ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు  fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 307, పేజీలు : 12 వెల : 6.50

**పుట్టబోయే పిల్లలకు బాంబు, గన్, శాటిలైట్ పేర్లు**

**కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ముదిరిన సరిహద్దు వివాదం**

9లో



వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్

## దేవినేని అవినాష్‌పై ఐటి గురి

### విజయవాడలో పలుచోట్ల సోదాలు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలో పలు ప్రాంతాల్లో ఐటి అధికారుల సోదాలు తీవ్ర కలవరాన్ని సృష్టిస్తున్నాయి. గుణదలలోని మాజీ మంత్రి దేవినేని నెహ్రూ కుమారుడు వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్ ఇంట్లో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఎంఎల్‌ఏ వల్లభనేని వంశీ,ఆయన బంధువులకి చెందిన భవనాల్లోను ఇతరుల ఇళ్ళల్లోను ఐటి దాడులు నిర్వహిస్తుందంటున్నారు.ఈ దాడులను దేవినేని అవినాష్,ఆయన అనుచరులు తీవ్రంగాఖండించారు. ఇందుకు నిరసనగా అవినాష్ అనుచరులు ఆందోళన చేపట్టారు.తనపై ఐటి దాడులు చేయడాన్ని తీవ్ర విషయంగా అవినాష్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సీనియర్ కాంగ్రెస్‌నేత వంశీరామ్ బిల్డర్స్ చైర్మన్ తిక్కవరపు సుబ్బిరామిరెడ్డి ఇంట్లోను, ఆ సంస్ధ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి ఇంట్లోను ఐటి సోదాలు జరుగుతున్నాయి. బంజారాహిల్స్‌లోని దేవినేని అవినాష్ స్థలాన్ని వంశీరామ్ బిల్డర్లు అభివృద్ధి చేసేందుకు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఆర్థికలావా ≫2

## పారదర్శకంగా.. ధాన్యం కొనుగోళ్లు

### వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలసాగుకు ప్రోత్సాహం

### ధాన్యం సేకరణ కోసం ప్రత్యేక యాప్ వినియోగం

### సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్ళలో అవినీతి లేకుండా పూర్తి పారదర్శక విధానాలు పాటించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రైతులకు కనీస మద్దతు ధరకన్నా,ఒక్క పైసా తక్కువ రాకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించిందన్నారు.మిల్లరులు,దళారుల ప్రమేయంలేకుండా ధాన్యం కొనుగోళ్ళను ప్రభుత్వం అమలు తెచ్చిన నూతన విధానంపై పూర్తి పర్యవేక్షణను వ్యవసాయ మార్కెటింగ్ అధికారులకు ఉండాలన్నారు.ముందస్తు అంచనాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు సాగాలన్నారు.ధాన్యం ప్యాకింగ్‌కు తగిన గొనె సంచులు అందుబాటులో ఉండాలన్నారు.రాష్ట్రంలో మాగాణితో పాటుగా చిరుధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు. ధాన్యంసేకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలపాలపై వ్యవసాయ పౌరసరఫరాలశాఖలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయానికి తీసుకుని వచ్చిన సందర్భంలో అయిన రవాణా, లేబరు ఖర్చుల చెల్లింపులో జవాబుదారీతనం ఉండాలన్నారు. అత్యంత పారదర్శకంగా చెల్లింపులు జరగాలన్నారు.రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ కార్పొరేషన్ నుంచి వారికి సొమ్ము చెల్లించాలన్నారు. ధాన్యం సేకరణ కోసం ఏర్పాటు చేసిన యాప్‌లో సిగ్నల్స్ సమస్యలు వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.సిగ్నల్ ఉన్న ప్రదేశాల్లోకి వెళ్ళగానే ఆ వివరాలన్ని ఆటోమెటిక్‌గా అన్ అవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికతను పాటించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళ,నగదు బదిలి సమాచారాన్ని రైతులకు ఫోన్లు ద్వారా తెలిపే స్థితి ఉండాలన్నారు.రాష్ట్రంలో 14.10లక్షల హెకార్టుల్లో వరి పండించాలని అధికారులు అంచనా వేసారు. మాయిశ్చరైజర్ మీటరు, అనాలసిస్ కిట్,హస్కరిమూవర్,ఫోకర్స్,ఎనామెల్ ప్లేట్స్, జల్లించే పరికరాలతో సహా వీటన్నింటిని కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి అత్యంత శక్తివంతమైన ఆదాయ వనరుగా వ్యవసాయాన్ని భావిస్తోందన్నారు.ఈ రంగం అభివృద్దికి వ్యయంతో నిమిత్తం లేకుండా అత్యంత ఉపయుక్తశక్తివంతమైన వ్యవస్ధలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్ధగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు ≫2

## నేడు విజయవాడలో జయహో బిసి

### మహాసభకు భారీగా ఏర్పాట్లు

### వాహనాల రాకపోకలు మళ్లింపు

### 89వేలమందిపైగా బిసి ప్రతినిధులు హాజరు

### సభకు సిఎం జగన్ వచ్చే అవకాశం



మంగళవారం విజయవాడలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపి విజయసాయి, మంత్రులు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలో వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగు తున్న జయహో బిసి మహాసభకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం జరుగుతున్న ఈ సభకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాల్గొనే అవకాశాలున్నాయి. సాధారణ గ్రామ వార్డు సభ్యుని నుంచి ప్రభు త్వంలో కీలక పదవులు నిర్వహిస్తున్న మంత్రులు,ఎంఎల్‌ఏలు,ఎంఎల్‌సీలు, జిల్లా,మండల పరిషత్ చైర్మన్లు,ఎంపీపీలు,జెడ్పీటీసీలతో సహా,నామినేటెడ్ సంఘాల అన్ని స్థాయిల బాధ్యులతో కలిసి 89వేల మంది ఈ సభకు హాజరవుతున్నారు.బిసిలంటే వెనుకబడిన వర్గాలు వెన్నెముక అని ఏపీ ప్రభుత్వం ≫2

## 'స్కిల్' స్కాంపై విచారణ

### 26మంది అధికారులపై కేసులు నమోదు చేసిన సిఐడి

### కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాజీ డైరెక్టర్, ఓఎస్‌డిలు కీలకనిందితులు

### హైదరాబాద్‌లోని ఇడి కార్యాలయంలో విచారణ

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్‌లో నిందితులకు ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడి) నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో విచారణను చేపట్టింది.ఈ కేసులో నిందితులుగా ఉన్న 26 మంది అధికారులపై ఏపీ సిఐడి కేసులు నమోదు చేసింది.వీరందరికి ఈడి నోటీసులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,ప్రత్యేమక కార్యదర్శి గంటా సుబ్బారావు, మాజీ డైరెక్టర్ లక్ష్మీనా రాయణ, ఓఎస్డీ నిమ్మగడ్డ కృష్ణప్రసాద్‌లు కీలక నిందితులుగా ఉన్నారు. డిజైన్ టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ పుణే,స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ముంబాయి, సౌమ్యాద్రి శేఖర్‌బోస్, ఎండీ సిమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా లిమిటెడ్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్ధ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ప్రతాప్‌కుమార్ కర్. డిజైన్‌టెక్ సీఎండీ వికాస్ వినాయక్ ఖన్వేలర్, ఇదే సంస్ధకు చెందిన సంజయ్‌దగ,స్కిలర్ సంస్ధకు చెందిన ముకుల్ అగర్వాల్, సౌరభ్‌గార్గ్. ఎలైడ్ కంప్యూటర్స్‌కు చెందిన ఎండీ హిర్జికంజీ పటేల్, శిరీష్ చంద్రకాంత్‌షా,సిమెన్స్ ప్రాజెక్ట్‌కు చెందిన సురేష్‌గోయలక్ష్ ఢిల్లీ.మనోకుమార్ జైన్,ఢిల్లీ.సౌరభ్‌గుప్తా గురు గ్రామ్, విపిన్‌శర్మ, సవాంగ్‌కుమార్‌లకు ఈడీ నోటీసులుజారీ చేసింది. వీరంతా సోమవారం నుంచి హైదారాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి దశల వారిగా విచారణకు కావాలని ఆదేశించింది.ఇందులో భాగంగా తాజాగా కీలక నిందితులుగా ఉన్నవారిని ఈడీ విచారిస్తున్నట్లు సమాచారం.నిందితులు ఈ విచారణలో పలు అంశాలకు సంబంధించి ఈడీకి వివరించినట్లు అందివచ్చిన సమాచారం.విచారణాంశాలు ఇంకా పూర్తిగా వెల్లడి కావాల్సి ఉంది. నకిలీ ఇన్ వాయిస్‌లు ద్వారా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్ధలో పలు డొల్ల(షెల్) కంపెనీల ద్వారా నిధులను మళ్ళించినట్లు అభియోగాలు ఉన్నాయి. గత ఏడాది డిసెం బరులో ఈ ఆరోపణలకు సంబంధించి విచారణానంతరం ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది.26మంది నిందితులుగా ఉన్న ఈ కేసులో రూ.242కోట్లు దారి మళ్ళినట్లు కీలకాభియోగం.ఇందుకు సంబందించి ఈడీ స్పందించి, భారీగా ఆర్థికంగా అవినీతికి పాల్పడ్డారనే అంశం కీలకంగా నిందితులందరికి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరు గుతున్నాయి. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్‌ల ప్రమేయం ఉందని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.ఈ కేసును ఈడీ విచారించడంతోపాటు ఇతర విచారణ సంస్ధలు జోక్యం చేసుకుని వాస్తవాలు వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు.అయితే ఈ కేసులో వాస్త వానికి సిఐడి విచారణకు తమ ప్రభుత్వమే ఆదేశాలు జారీ చేసిందని టీడీపీ నేతలంటున్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఈ స్కామ్‌లో ఉద్దేశపూర్వకంగా రాజకీయాలు చేయాలని చూస్తుందని ప్రతి విమర్శ చేస్తున్నారు.ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్ధలో సిమెన్స్ ప్రాజెక్ట్‌లో రూ.242 కోట్లు నిధులు డొల్ల కంపెనీల పేరుతో మళ్ళించడం చర్చనీయాంశంగా మారింది.ఈ స్కామ్‌లో కీలక నిందితులు తాము నిర్ధోషులమని,తమకు ఎటువంటి పాత్రలే నందున తమను కేసును తప్పించాలని న్యాయస్ధానాలను ఆశ్రయించిన పరిస్ధితు లున్నాయి.అయితే వారికి న్యాయస్ధానం నుంచి చుక్కెదురైంది.ఈ పరిణామాల నడుమ ఈ కేసులో కొన్ని డొల్లకంపెనీల నిర్వహకులు నిధుల మళ్ళింపుపై ఒప్పుకోలుకు వచ్చినట్లు సమాచారం.ఈ క్రమంలో నిందితులపై దశలవారిగా ఈడీ విచారణను నిర్వహిస్తోంది.

## బలపడిన అల్పపీడనం

### 3 రోజులు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు

**ప్రభాతవార్త,విశాఖపట్నం:** ఆగ్నేయ బంగాళాఖాతం-దక్షిణ అండమాన్ ఆనుకుని ≫2

**రాజ్యసభలో వైఎస్ చైర్మన్‌గా విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం**

3లో




## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించం: సజ్జల

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు జరుగు తున్న ప్రచారంలో నిజం లేదని ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. రాయలసీమకు సీఎం జగన్ సంపూర్ణ న్యాయం చేస్తున్నారన్నారు.విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందేగాని,ఉద్యోగాల్లో ఉన్నవారిని తొలిగించదన్నారు.ఒక ప్రభుత్వ విభాగంలో కొద్ది మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తూ ఆదేశాలు వచ్చాయన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే సీఎం జగన్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారన్నారు. సం బంధిత ప్రభుత్వ విభాగం అధికారులను తీవ్రంగా మందలించార న్నారు. వెంటనే సంబంధిత ఆదేశాలు



తొలిగించాలని ఆదేశించారన్నారు.పంచాయతీరాజ్ విభాగంలోను ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు అంశంపైనా విచారణ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎవరిని తొలిగించే ప్రసక్తేలేదన్నారు. రాయలసీమకు వైఎస్ జగన్మోహనరెడ్డి అన్యాయం చేసారంటూ టీడీపీ చేస్తున్న విషప్రచారం సరికాదన్నారు.రాయలసీమ ప్రజలను వైఎస్ రాజశేఖరరెడ్డితో సహా సీఎం జగన్ ఏమీ చేసారనే విషయం అక్కడి ప్రజలకు తెలుసునన్నారు.పోతిరెడ్డిపాడు ద్వారానీరు లిఫ్ట్ ≫2



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం జగన్

## దేశాన్ని తీర్చిదిద్దిన ఘనత అంబేద్కర్‌దే

### ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్దికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.భారతరత్న బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సం దర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయమే తన వ్యక్తిగత ≫2

వార్త

లోకజ్ఞానంతో కూడిన
అనుభవమే అదృష్టం.
-జాన్ లాసెటర్

-మాథ్యూ గ్రీన్

# అరుదైన వృక్షసంపదను కాపాడుకోలేమా?


ఎన్ని చట్టాలు చేసినా,ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉంది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్ ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం, వృక్ష సంపదను కాపాడేందుకు ఏకంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కొన్ని కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఇది ఆగినట్లు కన్పించినా ఇటీవలదాడుల్లో బయటపడుతున్న ఎర్రచందనం దుంగలు, పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయం చెప్పకనే చెబుతున్నాయి. కొన్ని సందర్భాల్లో స్మగ్లర్ల వద్ద తుపాకులు లాంటి మారణాయుధాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. గతవారంలో చిత్తూరు జిల్లాలో పోలీసులు పటిష్టమైన వలపన్ని వెంటాడి కీలకమైన ఇద్దరు స్మగ్లర్లను పట్టుకోవడంతోపాటు వాహనాలు, కోట్లాది విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పాత్రధారులే తప్ప సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న తమిళనాడుకు చెందిన కూలీలు ఎప్పుడూ పట్టుబడుతున్నారే తప్ప వీరిని ఈ పనిలోకి దించుతున్న అసలు పెద్దలను బయటకు తేలేకపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఈ ఎర్ర చందనానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితాలో సైట్స్( కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పైసీస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో పరిమితంగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు.వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్దగా గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. కానీ చైనా, జపాన్ దేశాల్లో మాత్రం ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో, కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతో ఎర్రచందనం దుంగల స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొందుతున్నారు. చెన్నై, ముంబాయి, కొచ్చి తదితర రేవులద్వారా సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాన కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒకవ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాలనుంచి కూడా ఈ అక్రమ రవాణా జరుగుతున్నది. అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ద్వారా ఎర్రచందనం మొక్కలను పెంచేకార్యక్రమం చేపడుతున్నా అవి ఆశించిన తీరులో నాణ్యతలేదని చెప్తున్నారు. ఈ చెట్లు శేషాచలం, వెలుగొండ అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలు ఏమోఇప్పటికీ మన శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు.కొన్నివందల సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నా తెలియడం లేదు.1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధప్రాంతాలతో పాటు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు చేశారు. అక్కడ కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. చెట్లు పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్న విషయంలో ఇప్పటికీ స్పష్టతలేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పు అని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి.జపాన్ కానీ, ఇటు చైనాకానీ వీటినితాము ఎందుకు కొంటున్నామో? ఎందుకు ఉపయోగిస్తున్నామనేది మాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయో డైవర్సీటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనం ఏడెనిమిది కోట్ల రూపాయల వరకు ఉంటుందంటున్నారు. అందుకే రాయలసీమలోని మాఫియాముఠాలు,కొందరు ఫ్యాక్షన్ నేతలు ఇంకొందరు రాజకీయవాదులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ,పోలీసు శాఖలో కొందరుసిబ్బంది స్మగ్లర్లతో కుమ్మక్కవుతున్నారు. చట్టంలోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఎర్ర చందనం అక్రమ రవాణాను నిరోధించడానికే ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతున్నది.ఇప్పటికైనా పాలకులు ప్రపంచంలో ఎక్కడాలేని అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

క్రమశిక్షణ, సౌశీల్యం, అంతర్దృష్టి, మానవీయత, కరుణ మొదలైన గుణాలు లోపించిన నాయకుల చేతుల్లో రాజకీయాలు ఉండడం కంటే అసలు రాజకీయాలే లేకపోవడం ఎంతో మేలు.



రామ్ మనోహర్ లోహియా

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమున్నప్పుడు మాత్రమే నటిస్తారు. కాని రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు

### పొగడ్తలతో సరి?

**దేశప్రధాని,** భారత రాష్ట్రపతి రాష్ట్రపర్యటనలకు వచ్చిన సందర్భాల్లో రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల శక్తి సామర్థ్యాలను పొగుడుతూ ప్రసంగాలు చేస్తున్నారు.అయితే రాష్ట్రంఎనిమిది సంవత్సరాలు గడిచినా విభజన గాయాల నుంచి ఇంకా కోలుకోని పరిస్థితి ఉంది.విభజనలో తీరని అన్యాయంజరిగింది.ముఖ్యంగా రాష్ట్రానికి రాజధాని అంటూ లేకుండా విభజించి గాలికి వది లేశారు. ఇందుకు రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించిన కేంద్రమే బాధ్యత వహించాలి.ప్రధాని అమరావతి రాజధానిగా శంకుస్థాపన చేశారు. రాష్ట్రపతి ఏకంగా అమరావతి జాతీయ వారసత్వ సంపద అని కీర్తించారు. మరిఈరోజు అమరావతి పరిస్థితి ఏమిటి? ఈ సమస్య అమరావతి రైతులదికాదు,రాష్ట్ర ప్రజలది.దేశానిది కూడా.అసంబద్ధ నిర్ణయాలతో లేని అధికారాలతో, దుర్బుద్ధితో రాష్ట్రపాలకుల ప్రజావ్యతిరేక నిర్ణయాలను కేంద్రంకట్టడి చేయకుండా రాజకీయప్రయోజనాలే ముఖ్యంగా చోద్యం చూస్తోంది. ఇందుకు కేంద్రపాలకులు పూర్తి బాధ్యత వహించాలి. అమరావతేరాజధాని అంటున్న బిజెపినేతలు అమ రావతిలో కేంద్ర కార్యాలయాల నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు?

-జి.కృష్ణ, ఏలూరు జిల్లా

### ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో బూతులా?

**తెలంగాణలో** పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు లక్ష్యంగా పని చేస్తున్నామనిపోలీసుశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. అయినా కొందరు తీరుతో అదివిమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీ సులు వాహనదారులు, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇష్టంవచ్చినట్లు బూతులు తిడుతున్నారు.వాహనదారుల నుంచి బండ్ల తాళాలు లాక్కుంటున్నారు. ఆ అధికారం మాకుంది అని కరాకండిగావ్యవహరిస్తున్నారు.సిఐ,ఎస్సై స్థాయిఅధికారులు మంచిగా మాట్లాడుతున్నా కిందిస్థాయి వారితో ఇబ్బందిగా ఉంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

**రాష్ట్రంలో** ప్రభుత్వసభలకు,ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జనలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరోవైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానాలకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసిరకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలతోపాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకు వచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫుట్‌బాల్‌లో మనమెక్కడ?

**ప్రపంచ** దేశాలన్నీ ఫుట్‌బాల్ జ్వరంతో ఊగిపోతున్నాయి. కానీ జనాభాలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్న ఇండియాకు మాత్రం ఫుట్‌బాల్ టోర్నమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం.ఈదుస్థితికి కారణం మనదేశంలో ఫుట్‌బాల్‌కు సరైన ప్రోత్సాహం లేకపోవడమే. ఫుట్‌బాల్ క్రీడకు కానీ, ప్లేయర్లకు కానీ సరైన ఆదరణ లభించడం లేదు. ప్రస్తుతం ఖతర్ దేశంలో జరుగుతున్న ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో భారత దేశంకన్నా చిన్నవైన చాలా దేశాలు పాల్గొంటున్నాయి. జనాభా పరంగా ఆర్థికవృద్ధిపరంగా చాలా దేశాల కంటె ఎంతో ముందంజలో ఉన్న మనం పట్టుమని పదిమంది గట్టి ఫుట్‌బాల్ ఆటగాళ్లను తయారు చేయలేకపోతున్నాం. ఫుట్‌బాల్ ఆడగలిగిన ప్రతిభా నైపుణ్యాలు ఉన్న ఆటగాళ్లు మన దేశంలో లేరనుకోవడానికి వీలు లేదు. కాకపోతే అటువంటివారిని గురి_ంచి తగిన శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా తయారు చేయడంపై మన ప్రభుత్వ ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు.

- జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### అతితెలివి ఢిల్లీలో చూపండి!

**చంద్రబాబుకు** కర్నూలులో హైకోర్టు ఇష్టం ఉందా లేదా? అని మంత్రి బుగ్గన అడగడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు అధికారం మీకుఇచ్చారు.చంద్రబాబుకు ఇవ్వలేదు.హైకోర్టు నిర్ణయం చంద్రబాబు పరిధిలో లేదు. రాష్ట్ర లోకాయుక్త కార్యాలయం కర్నూల్‌లో పెట్టారు. చంద్రబాబుని అడిగి, ఆయన ఆమోదంతో పెట్టారా? విభజన హామీలు సాధించడంలో పూర్తిగా విఫలమై ఇలా వెకిలి చేష్టలకు వ్యర్థ ప్రేలాపనలకు దిగారు. మీ ప్రతాపం ఢిల్లీలో చూపాలి. ఆ గర్జన సభలు ఢిల్లీలో జరిపితే మీ బండారం మరింత బయటపడుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పని చేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణ లేకుండా ఉంది. మహిళలు, బాలికలకు ప్రమాదకరపరిస్థితులుఎదురైతే ఏవిధంగాతమను తాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి.అదే విధంగా మహిళలపై దాడులుచేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పై అధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. పని చేసే కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధన రాజకీయ నిర్మూలనే అవినీతి అంతానికి మార్గం!

ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాప లేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకో కుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు.

సంపత్ గడ్డం

అవినీతి నేడు అనేక రూపాల్లో బుసలు కొడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల చావుల మీద, వారి శ్రమతో కూడిన చెమట చుక్కల ధార మీద అందమైన భవంతిలా నిర్మాణమైన నన్నెవ్వరూ ఏం చేయలేరు అన్నట్లుగా దర్జాగా కూర్చుంది. ప్రభుత్వ పథకాలు అందాలంటే లంచం, మన భూమి మన పేరు మీదకు మార్చాలంటే లంచం. ఇలా ఒక్కటేంటి లంచానికి అనేక రూపాలు ఉన్నాయి. ఆ లంచమే నేడు పేద, సామాన్య ప్రజల బతుకుల పీకనొక్కుతూ ఊపిరితీస్తున్నాయి. లంచానికి బలైపోయిన వాళ్లతోపాటు, లంచం ఇవ్వలేక అధికారులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. అవినీతికి పాల్పడడంలో వారూ వీరూ అని ఏం స్పష్టంగా చెప్పలేం. నేటి సమాజంలో అటెండర్ నుంచి పై స్థాయి అధికారుల దాకా లంచాలకు రుచి మరిగినవారే. అడ్డదారిలో ఎలాగైనా సరే మన పని అయిపోతే చాలు అనుకునే పౌరుల అత్యుత్సాహం కూడా అవినీతి పెరిగిపోవడానికి మరింత కారణమని చెప్పవచ్చు. ప్రభుత్వాల చేత పనిచేయించుకోవడం ప్రజల బాధ్యత. కానీ నేడు ఆ ప్రజల హక్కుకు లంచాల రూపంలో ఫీజు చెల్లించనిదే పనులు కాని దుర్భర పరిస్థితిలో ఉన్నాం. అయితే అవినీతిని నిర్మూలించడానికి అనేక సంస్థలు పనిచేస్తున్నప్పటికీ నీతి మాత్రం గెలవడం లేదు. ఎప్పుడూ ఓడిపోతూనే ఉంది.ప్రభుత్వాలు అనుకుంటే అవినీతి అంతం కాదా? వాస్తవానికి ప్రభుత్వాల్లో పనిచేసే ఉన్నతాధికారులే లంచాలకు రుచి మరిగారనడానికి సందేహం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం వచ్చిన తరువాత లంచాలు విపరీతంగా పెరిగిపోయాయి. కొన్ని బహిరంగంగా తెలిసినా, మరికొన్ని అంతర్గతంగా నిత్యం జరుగుతున్నాయి. దర్యాప్తు సంస్థల్లో పని చేసిన వారు సైతం గతంలో అవినీతి ఊబిలో పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాపలేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకోకుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల



ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు. సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో పనిచేసే వారికే ప్రజాసమస్యలు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. వారు ఎక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడుతూనే ఉంటారు. పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఈ సమాజం పక్షాన బాధ్యతగా ఉంటారు. ప్రస్తుతం నేటి ప్రస్తుత పరిస్థితులలో రాజకీయ సామాజిక బాధ్యత అన్న సంగతిని అటు పాలకులు, ఇటు పార్టీల అధినేతలు మరిచిపోయారనిపిస్తోంది. ప్రజాస్వామ్య విలువలు తెలిసిన నాయకుల కంటే సూట్ కేసుల్లో డబ్బులు అప్పచెప్పి టికెట్లు తెచ్చుకొని రెడీమేడ్ నాయకులు రోజురోజుకు తయారవుతున్నారు. జనంలో నుంచి జనం కోసం పుట్టిన నాయకులు కాకుండా ధనం నుంచే ధనం ఉంటే చాలు అధికారం దక్కించుకోవచ్చనే నాయకుల వల్ల రోజురోజుకు ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయి. ఒకప్పుడు ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తే అది కాస్త నేడు రాజకీయ హోదా అనుభవించడానికే ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల సమయానికి రెడీమేడ్‌గా సూట్‌కేసులతో అధినేతలను ప్రసన్నం చేసుకొని పార్టీ టికెట్ సంపాదించి రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. ప్రజాసేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్న సామాన్య, మధ్యతరగతి వారు కనీసం సర్పంచిగా కూడా పోటీ చేయాలంటే భయపడేలా స్వచ్ఛమైన నాయకత్వం, జనాదరణ ఉన్న నాయకులు ధన రాకీయాల ముందు వంచనకు గురవుతున్నారు. రాజకీయం పెత్తనం చెలాయించడానికో హోదా అనుభవించడానికి మాత్రమే కాదు. రాజకీయం అంటే ఉద్యోగం కాదు. నిస్వార్థ సేవ. అటువంటి సేవ రాజకీయాలు నేడు ఖరీదైపోయాయి. నాయకుల కనుసన్నల్లో మెదిలినోళ్లకే సంక్షేమ పథకాల్లో ముందు వరుసలో అవకాశాలు ఇవ్వడం లాంటి వివక్షను ఆయా రాజకీయ నాయకులు నాయకత్వం వహించే చోట పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారు. ఇదంతా సామాజిక బాధ్యతను విస్మరించే నాయకుల పరిస్థితి. ఏళ్ల తరబడి జెండాలు మోసిన కార్యకర్తలు, అలాగే రెడీమేడ్ నాయకులను భుజాన మోస్తూ బలపుతున్నారు. అటువంటి స్వార్థ వారసత్వ రాజకీయాలను మార్చి గుణాత్మక విలువలతో కూడిన రాజకీయ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంలో యువత చైతన్యం కావాల్సిన అవసరం ఉంది. అలాగే యువతకు రాజకీయాలలో అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ పార్టీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా ధనబలం, కలిగిన రెడీమేడ్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే నేడు స్వాతంత్ర్య భారతదేశం ఇంకా అభివృద్ధిలో అంతంత మాత్రంగానే. ఇతర దేశాలతో పోల్చిచూస్తే కన్పిస్తుంది. ధనం ఉన్నోళ్లకు కాకుండా ప్రజల పట్ల విశ్వాసంగా ఉన్న వారికి రాజకీయాల్లో భాగస్వాములను చేసినప్పుడే మానవత్వపు సేవ నాయకత్వం ఏర్పడుతుంది. రాజకీయాలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలెత్తుతూ కోట్ల రూపాయల ధనం వెదజల్లుతూ రాజకీయాల్లో లబ్ధి పొందాలని చూసే ధన రాజకీయాలను ఓడించినప్పుడే అవినీతిని అంతం చేయగలుగుతాం. ఆ దిశగా ప్రతీ పౌరుడు ముందుగా బాధ్యతగా సాగాల్సిన అవసరం ఉంది. ●

# రోడ్డు భద్రత పాటిస్తేనే మనుగడ



ఐ.ప్రసాదరావు

రోడ్డు భద్రతతోనే జీవుల మనుగడ ముడిపడి ఉంది. రోడ్ల పరిశుభ్రత, చెట్ల పెంపకం,రక్షణ సౌకర్యాలు వంటివి పరిసరాలను కాపాడుతాయి. పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ, వేగ నియంత్రణ ద్వారా పలు ప్రాణాలను కాపాడగలం. 2021 లెక్కల ప్రకారం 4,03,116రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇవి అన్నీ మానవ,జంతు మరణాలకు కారణమవుతున్నాయి. పర్యావరణానికి,కాలుష్యానికి కారణమవుతోంది. కొన్ని వాహనాలద్వారా టాక్సిక్ మెటల్స్ అనగా సీసం, మెర్క్యూరీ, కాడ్మియం, హైక్సా యాలెంట్ క్రోమియం వంటివి ఉండుట వల్ల పర్యావరణానికి కీడు కలుగుతుంది. ప్రమాదాల మూలంగా కొన్ని రసాయనాలు, ఫ్లూయిడ్స్ ఈ ప్రమాదాల్లో రోడ్ల మీద ప్రవహించడం ద్వారా భూఉపరితం, భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భారీ ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను రోడ్డు పక్కన వదిలి వేయడం వల్ల వ్యర్థాలుగా మారి పర్యావరణ కాలుష్యం పెరుగు తుంది. అలాగే కాలం చెల్లిన వాహనాలు కూడా పలురకాల ప్రమాదాలు తెచ్చి పెడుతున్నాయి.2025నాటికి మనదేశంలో 22.5మిలియన్ల వాహనాలు ఆయుష్షు తీరేవిగా అనగా కాలం చెల్లినవిగా ఉండబోతున్నాయి. తేలిక, భార రహిత వాహనాలకు భారత్ నిలయంగా మారుతోంది. 2021లో జాతీయ ఆటో మొబైల్ స్క్రేపేజీ పాలసీ అమలులోకి వచ్చినా, నేటికీ అనేక బాలారిష్టాలు ఎదుర్కొంటున్నది. ప్రమాదాలకు గురైన వాహనాలను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయడం లేదు. రోడ్డు పక్కన వదిలివేయడం ఆనవాయితీగా వస్తోంది. అన్ సైంటిఫిక్ మెథడ్ ద్వారా ధ్వంసం చేస్తున్నారు. ముఖ్యంగా ఆయిల్స్,కూలెంట్స్,పగిలిన గాజు వ్యర్థాలు, వాహనాలు, పలుభాగాలు భూ ఉపరితలాన్ని కమ్మేస్తూ, కాలుష్యం పెరుగుతుంది.ముఖ్యంగా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, పర్యావరణ పరిరక్షణ



రెండింటికీ అవిభాజ్య సంబంధంఉందని గుర్తించాలి. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం 'అతివేగం' 2020లో జరిగిన ప్రమాదాల్లో సుమారు 91,239ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి అనితెలిపారు. 69.3శాతం మరణాలు సంభవించాయి. గత ఐదు సంవత్సరాలుగా రోడ్డుప్రమాదాలను పరిశీలిస్తే సుమారు 60శాతం ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి.గంటకు 10 కి.మీ వేగం తగ్గించి వాహనాలు నడిపితే సుమారు 12 నుంచి 18 శాతం ఇంధన ఆదా చేయవచ్చు అని నివేదికలు చెబుతున్నాయి.కర్బన్ ఉద్గారాలు, నైట్రోజన్ ఆక్సైడ్, పర్టిక్యులేట్ మేటర్ (పి.ఎమ్) తగ్గుతుంది. ఈ అంశంపై ఇటీవల అమస్టర్డామ్‌లో సర్వేచేయగా 100కి.మీనుంచి 80కి.మీ వాహన వేగం తగ్గించగలిగితే సుమారు 15 శాతం వాయుకాలుష్యం తగ్గుతుంది అని తెలిపారు. 120 కి.మీ వేగంతో జాతీయ రహదారిపై ప్రయాణం చేయడంద్వారా గాలికి వ్యతిరేకదిశలో ప్రయాణం చేయడంవల్ల ఇంధనం ఎక్కువగా ఖర్చుచేస్తున్నారు. అందుచేతనే 96.5కి.మీ వేగంతో ప్రయాణిస్తే 25శాతం ఇంధన ఆదా చేయవచ్చు. కావున ఇటీవల ప్రపంచ దేశాలు వాహన వేగం నియంత్రణకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. 'వేల్స్' ప్రభుత్వం 80కి.మీ వేగానికి వాహనాలను నియంత్రణ చేసింది. ఇక మన దేశంలో 'సేవ్ లైఫ్ ఫౌండేషన్' పరిసరాల రక్షణకు,వేగ నియంత్రణకు ప్రయత్నాలు చేస్తున్నారు. 'జీరో ఫెటలిటీ కారిడార్' ముంబై మార్గంలో అమలుచేయడం ద్వారా 52శాతం మరణాలు తగ్గాయి. ఇక ఇటీవల ప్రభుత్వాలు గ్రీన్ కారిడార్ పేరిట అడవుల్లో కూడా రహదారులు నిర్మించడం వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అభివృద్ధి పేరిట అడవుల్లో జంతువులు జనావా సాలకు వచ్చి, చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాం. పులులు, చిరుత, ఏనుగులు, వ్యవసాయ భూముల్లో సంచరిస్తూ ఇటీవల ప్రాణ, ఆస్తి నష్టం కలుగచేస్తున్నాయి. రోడ్డు నిర్మాణం సమయంలో సిగ్నల్ వ్యవస్థలో అప్పుడప్పుడు ఆసెబెస్టాస్ వాడుతున్నారు. ఇదీ పర్యావరణ కాలుష్యం పెరగడానికి కారణం అవుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా అల్యూమినియం కాంపోజిట్ ప్యానెల్స్ వాడటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విధంగా పర్యావరణ పరిరక్షణలో పలు విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పౌరులు, ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# అట్టడుగు వర్గాల ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలి

అలేఖ్య

నేటి అంతర్జాల యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మునుపెన్నడూ చూడని పురోగతిని నేటి తరం చూస్తోంది. కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసన ఐఓటి, రాబోట్లు, బిగ్ డేటా వంటి అనేక అంశాలను నేటితరం నేర్చుకుంటోంది. ఈ ఆధునిక శాస్త్రాల ఆధారంగా రూపొందించబడిన, అనేక ఆధునిక వస్తువులు, ఆధునిక సేవలు, ఆధునిక ఆవిష్కరణలను ధనిక వర్గం ఈపాటికే వినియోగించుకుంటూ ఉండగా సగటు మనిషి మాత్రం వీటికి దూరంగానే ఉంటున్నాడు అన్నది నిజం. మన దేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశం మాత్రమే కాదు, అత్యధిక సమస్యలున్న దేశం కూడా మనదే కావడం అత్యంత విచారకరం. ఇప్పటికీ మన దేశంలో ఎంతోమంది పేదవాళ్లు కూడు, గుడ్డ, ఆవాసం, ఆరోగ్యం రక్షిత మంచినీరు, కాలుష్యం లేని వాతావరణం వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేక బాధపడుతూ ఉన్నారు. వీటన్నిటినీ పరిష్కరించడానికి సరైన పరిష్కారాలు మన దగ్గర లేవా అంటే ఉన్నాయని సమాధానం వస్తుంది.శాస్త్రసాంకేతిక రంగాలలో నేడు లభ్యమవుతున్న ఆధునిక అంశాలను వీటి పరిష్కారానికి ఉపయోగించుకున్నట్లయితే వీటికి తేలికగానే మనం పరిష్కార మార్గాలు చూపవచ్చు. కానీ వీటికి పరిష్కారాలు చూపే ఆధునిక సేవలు,ఆధునిక పద్ధతులను ఎంతో మంది మన దేశంలోని పేదవాళ్లకు అందుబాటులో ఉన్నాయి అనేదే ఇక్కడ ప్రశ్న. మన దేశంలోని అనేక సమస్యలకు అత్యంత చవకైన, అవసరమైన, నమ్మదగిన పరిష్కార మార్గాలు కూడా అనేకమంది అట్టడుగు వర్గాలకు చెందినవారి నుండి సాధ్యమవ్వటం చూస్తూ ఉంటే మనకు ఆశ్చర్యం వేయక మానదు. వీరందరూ పెద్ద పెద్ద చదువులు చదివి పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు కాదు. వీరు కేవలం తమకు వారసత్వంగా వచ్చిన విషయపరిజ్ఞానం ద్వారా ప్రకృతిలో లభ్యమయ్యే వనరుల సహాయంతో తమ చుట్టూ అలుముకున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతున్నారు. కాశ్మీర్‌కి చెందిన ముస్తక్ అహ్మద్ రూపొందించిన మడత పెట్టగల గ్యాస్‌సిలిండర్లను మోసుకెళ్లగల వాహనం, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ధరంవీర్ కాంభోజు రూపంలో ఉపయోగకారి అయిన ఆహార శుద్ధి యంత్రం, మిట్టి కూల్ అనబడే మట్టితో రూపొందించిన రిఫ్రిజిరేటర్ వంటివన్నీ కూడా అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు రూపొందించినవే ఒకప్పుడు ధరంవీర్ ఢిల్లీలో రిక్షా నడుపుకునే కార్మికుడు. కానీ ఇప్పుడు తన ఆహార శుద్ధి యంత్రాన్ని ఎంతో మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అమ్మడం ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించడమే కాకుండా కోట్ల రూపాయలను ప్రతి ఏడాది ఆర్జించడానికి సహాయపడుతున్నాడు. అంతేకాకుండా అతను రూపొందించిన ఆహార శుద్ధి యంత్రం నేడు అనేక దేశాలకు ఎగుమతి చేయబడుతోంది.ఏదైనా ఒక ఆవిష్కరణ సాధ్యం కావాలన్నా,ఆ ఆవిష్కరణ వాస్తవ రూపం దాల్చి వాణిజ్యపరంగా విజయవంతమై మార్కెట్లో అమ్ముడు పోవాలన్నా మన సాంకేతిక శాస్త్రవేత్తలు ఓ పెద్ద విధానాన్నివివరిస్తారు. సాంకేతిక సంస్థలు ఇంకుబేటర్లు స్టార్టప్‌లు సహాయం చేసే బ్యాంకులు మార్కెట్లో వస్తువుకు ప్రచారం వంటి అనేక అంశాలు ఈ విధానంలో ఇమిడి ఉన్నాయి. కానీ వీటన్నిటికీ అతీతంగా గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక విద్యకు కూడా నోచుకోని సామా



జికంగా ఆర్థికంగా వెనకబడిన అట్టడుగు వర్గాల నుండి కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతూ సమాజంలోని సామాన్యులకు ఇవి అందుబాటులోకి రావటం చూస్తూ ఉంటే మన శాస్త్రవేత్తల విధానాలను వీళ్లు సవాలు చేస్తున్నాట్లు కనపడుతుంది. కనీసం పాఠశాల విద్య కూడా లేనివీరు తయారు చేసిన అనేక ఆవిష్కరణలను చూసి పెద్ద పెద్ద మేధావులు శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోతున్నారు. కాకపోతే వీడి ఆవిష్కరణకు ఆ సాంకేతికత జోడైతే మరింత నాణ్యమైన సమర్థవంతమైన వస్తువులు సామాన్య మానవులకు అందుబాటులోకి రాగలవు. సమాజానికి అవసరమైన ఆవిష్కరణలను కనుగొనటం నేడు కొత్తేమీ కాదు. 70వ దశకంలోనే శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్ర ఫలాలు గ్రామీణ ప్రాంతాల్లోని అక్కడి వర్గాలకు చేరటం లేదని గుర్తించారు. గ్రామీణ ప్రాంతాల్లోనివారి అవసరాలు ప్రత్యామ్నాయ సాంకేతిక అవసరాన్ని వీరు గుర్తించారు. భారతీయ విజ్ఞాన సంస్థకు చెందిన ఏకేయన్ రెడ్డి అస్త్ర అనే సంస్థను స్థాపించి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలు తీర్చడానికి శాస్త్ర సాంకేతిక రంగాలను ఆ దిశగా మళ్లించే ప్రయత్నం ప్రారంభించారు. ఆయన రూపొందించిన అత్యధిక సామర్థ్యంతో తక్కువ ఇంధనంతో పనిచేసే వంటపొయ్యిని ఇప్పటికీ కర్ణాటకలోని మారుమూల ప్రాంతాల్లో ఎంతోమంది ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా 80వ దశకంలో రాజీవ్‌గాంధీ మార్గదర్శకత్వంలో రైల్వే రిజర్వేషన్ కంప్యూటరీకరణ, గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం, వాతావరణ పరిశోధనకు సూపర్ కంప్యూటర్ వినియోగం వంటివి విజయవంతంగా అమలుపరచడం జరిగింది. మన దేశంలోని సి డాట్ రూపొందించిన డిజిటల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు అత్యధిక జనాభాగల భారతదేశం అంటే వాటి అవసరాలు చేపట్టగలుగుతోంది. అప్పటివరకు విదేశాల నుండి దిగుమతి చేసుకున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలను తీర్చలేకపోయాయి. దీనికి ముఖ్యకారణం అత్యధిక వేడిని తట్టుకోలేకపోవడం. అదేవిధంగా ఒకేసారి ఎక్కువ మంది ఫోన్లు చేయడం వల్ల నెట్‌వర్క్ ఆగిపోవడం వంటి సమస్యలకు అవి పరిష్కారం చూపలేకపోయాయి. అక్షయతకు విద్యుత్తును అవి వాడటం వల్ల పరిసరాలు త్వరగా వేడెక్కి పాడైపోవడం వల్ల వాటిని వినియోగించడానికి ఎయిర్ కండిషనర్లు వంటి అదనపు పరికరాలు అవసరమయ్యాయి. కానీ దేశీయంగా సిడాట్ రూపొందించిన డిజిటల్ ఎక్స్ఛేంజీలు అతి తక్కువ విద్యుత్తును ఉపయోగించడం వల్ల 50 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పని చేయటం ప్రారంభించాయి. మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఎంతోమంది చదువుకొని మేధావులు తమ మెదడులకు పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలను కనుగొంటూనే వున్నారు. కాకపోతే వీరెవరూ వెలుగులోకి రావట్లేదు. ఇటువంటి వారిని వెలుగులోకి తీసుకొచ్చి, వారి ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగాల మద్దతును ఇచ్చి వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. 90వ దశకంలోనే ఐఐయం అహ్మదాబాద్‌కు చెందిన అనిల్‌గుప్తా ఈ బృహత్తర కార్యక్రమానికి పూనుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో వున్న నిజమైన ఆవిష్కర్తలను గుర్తించి వారి ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి వారిని పారిశ్రామికులుగా తీర్చిదిద్దడం మొదలు పెట్టారు. భారత ప్రభుత్వ సహాయంతో అనిల్ గుప్తా గ్యాన్ అనే పేరుతో అట్టడుగు వర్గాల ఆవిష్కర్తల సమూహాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత అవసరం తీర్చడానికి పూనుకున్నారు. మన దేశంలోనే అంతర్జాతీయంగా పేరుపడ్డ శాస్త్ర సాంకేతిక సంస్థలు పరిశోధనా సంస్థలు అక్కడి వర్గాల ఆవిష్కర్తలకు తమ సంస్థల్లో చోటు కల్పించి వీరి ఆలోచనలకు మరింత పదును పెట్టగలిగితే వీరి నుంచి సమాజానికి అవసరమైన మరెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయి అనటంలో ఏ సందేహం లేదు. ●



అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు. (అమరావతి- ప్రభాతవార్త ప్రతినిధి)

# గుంటూరు వార్త



# విద్యకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత

**గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యతను ఇచ్చి బడి పిల్లలకు మంచి రుచికరమైన పోషకాహారాన్ని మధ్యాహ్న భోజనం పథకం కింద అందిస్తోందని, ఆ మేరకు బడి పిల్లలు అందరూ తప్పకుండా బడిలో అందించే భోజనాన్ని తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు, స్కూల్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.. మంగళవారం మధ్యాహ్నం మంగళగిరి మండలం నూతక్కిలో అనపోతనజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్‌కలెక్టర్

**బడి పిల్లలందరూ స్కూలులో మధ్యాహ్న భోజనం తీసుకునేలా చూడాలి**

**-అధికారులకు కలెక్టర్ ఆదేశం**





శివనారాయణ శర్మతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులకు బూట్లు, స్కూల్ యూనిఫాం డ్రస్సులు ఎన్ని జతలు అందించారని ప్రధానోపాధ్యాయుడు రాజీవ్ రత్నను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు.. అందుకు సమాధానం ఇవ్వని ప్రధానోపాధ్యాయుని తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తమకు రెండు జతల యూనిఫాం డ్రస్సులు ఇచ్చారని, బూట్లు తమ కాలి సైజుకు సరిపోని కారణంగా వాటిని వెనక్కి పంపటం జరిగినట్టు తెలిపారు. చరవాణి ద్వారా జిల్లా విద్యాశాఖాధాకారి శైలజతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మూడు జతల యూనిఫాం డ్రస్సులు అందించాల్సి ఉండగా, రెండు జతలు మాత్రమే అందించటం జరిగిందని, అలాగే బూట్లు కూడ విద్యార్థులకు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు బూట్లు , ఒక యూనిఫాం లను వెంటనే అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక పథకాలు అమలుచేస్తోందని, విద్యార్థులకు ముఖ్యగా మంచి చదువును అందించేందుకు మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. నాడు-నేడు కింద పాఠశాలలను ఆధునీకరించి కార్పొరేట్‌కు ధీటుగా బల్లలు, గ్రీన్‌బోర్డు , ఫ్యాన్లు, మంచి వెలుతురు కోసం లైట్లు ఏర్పాటుచేస్తోందని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద మంచి శుచి, రుచిగల రోజుకొక మెనూ ప్రకారం అందిస్తున్నట్టు తెలిపారు. అన్ని సబ్జెక్టుల్లో బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. అనంతరం ఎఫ్ఏ2 లెక్కల పరీక్షలో 20కి 20 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపూర్వకంగా వారికి పెన్నులు అందించి అభినందించారు.. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించే భాగంగా జిల్లాకలెక్టర్ స్వయంగా భుజించి రుచిని పరిశీలించారు. ఈసందర్భంగా అమ్మఒడి పథకం అందరికీ అందిందా అని విద్యార్థులను ప్రశ్నించగా, వారిలోటెన్త్ విద్యార్థిని ఫాతిమా అందలేదని తెలిపింది.. సదరు విద్యార్థిని తల్లి తండ్రులు లేరని తెలపగా ఆ విద్యార్థినికి అమ్మఒడి పథకాన్ని అందించేందుకు తప్పక చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. మంగళగిరి తహశీల్దార్ రామ్‌ప్రసాద్, ఎమ్డీఒ రామ్ ప్రసన్న, డిఎల్‌డిఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ముందడుగు

**గుంటూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరు నగరంలోని లాడ్జి సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి , రాష్ట్ర సమాచారహక్కు చట్టం కమిషనర్ పి.శామ్యూల్ జోనాధన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నామన్నారు. దేశం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని, అంటరానితనం, కులవివక్ష, వంటి సమాజిక రుగ్మతలే కాకుండా , న్యాయ శాస్త్రంలో ఆయన నైపుణ్యాన్ని గొప్ప న్యాయ కోవిదుడిగా దేశం చూడటం జరిగిందన్నారు. అనేక రకాలైన ఆర్థిక సంస్కరణలు చేసి రిజర్వు బ్యాంకు ఏర్పాటులోన కాని, మార్గదర్శకాలు రూపొందించటంలో కానీ అన్ని

**- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

రంగాల్లో ఆయనకున్న సామర్థ్యాన్ని భారతదేశం మొత్తం చూడటం జరిగిందన్నారు.. అలాగే ఆయన కలలుగన్న భారతదేశం సాధించటానికి మనందరం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రయత్నంగా నవంబర్ 26 వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ ప్రజలందరినీ ఇందులో భాగస్వాములను చేయటం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలతో భారతదేశం అగ్రగామి దేశంగానిలబడటానికి ప్రధాన కారణం అంబేద్కర్ రచించిన మన రాజ్యాంగమేనని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా ప్రజలందరికీ ఆయన ఆశయాలను గుర్తుచేస్తూ ప్రజలను, స్వచ్ఛంద సేవా సంస్థలను, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారినే కాకుండా అన్ని రంగాల్లో పనిచేస్తున్న వారిని, ప్రజలను భాగస్వాములుగా చేసి ఆయన ఆశయాలు సాధించటానికి కృషిచేస్తున్నామన్నారు. రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.శామ్యూల్ జోనాధన్ మాట్లాడుతూ, అణగారిన, అంటరాని, వారిని వారి బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయటానికి అంబేద్కర్ కృషిచేశారన్నారు.విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మదుసూదనరావు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు అండదండగా జగన్ ప్రభుత్వం: ఎంపి విజయసాయిరెడ్డి



అమరావతి, డిసెంబర్6, ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో బీసీ కులాల జనగణన డిమాండ్‌కు, పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలు, అత్యున్నత న్యాయవ్యవస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించటాన్ని వైకాపా పూర్తి మద్దతు తెలుపుతుందని ఎంపి, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.. ఈమేరకు మంగళవారం పలు అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో తానుతొలిసారిగా

**బాబు చేసిన హేళన, తిట్టిన తిట్లు మర్చిపోయేంత మతిమరుపు ప్రధానికి లేదు**

లేవనెత్తే అంశం ఇదేనన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధిని ప్రోత్సహించటమే భారతదేశం వంటి సంక్షేమ రాజ్యాల ముఖ్య కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన కులాలే వెన్నెముక అన్న నినాదంతో బుధవారం విజయవాడలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయహో బిసి మహాసభకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీకి చెందిన ముఖ్యనేతలతో కలిసి మంగళవారం సాయంత్రం విజయసాయిరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందించారు. చంద్రబాబు ప్రధాని వెనుక పరిగెత్తుకుంటూ వెళితే సంస్కారం కొద్దీ ఆయన పలకరించారని, బాబు చేసిన హేళన, తిట్టినతిట్లు మర్చిపోయేంత మతిమరుపు ఆయనకు లేదని అన్నారు. నిమిషం ఎదురుగా నిల్చుంటే ఎల్లో మీడియా ఎన్నోకట్టు కథలు అల్లుతోందని అన్నారు.



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ హెచ్. అరుణ్‌కుమార్, ఎపి పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.వీరపాండ్యన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి గుంటూరు నుంచి హాజరైన జెసి జి.రాజకుమారి, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎనున్నా వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మీగిడ్డి, డిఎస్ఒ పద్మశ్రీ, తూనికలు కొలతలశాఖ డిప్యూటీ కమీషనర్ షాలేజ్ రాజు తదితరులు (గుంటూరు, పభాతవార్త ప్రతినిధి)

## బ్లేడుతో దాడి ఘటనలో చికిత్స పొందుతూ వైద్యవిద్యార్థిని మృతి



పెదకాకాని. డిసెంబర్6,ప్రభాతవార్త:పెదకాకాని మండల పరిధిలోని తక్కెళ్ళపాడుగ్రామంలో ఎంబిబిఎస్ విద్యార్థిని తపస్వీపై సర్జికల్ బ్లేడుతో జ్ఞానేశ్వర్ అనే వ్యక్తిదాడికి పాల్పడ్డాడు. ఈఘటనలో విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. యువతి కేకలు విని స్థానికులు ఆమెను గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళ వా రం తపస్వి మృతిచెందింది. అనంతరం పంచనామ నిర్వహించి. తపస్వి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. పోలీసుల కథనంప్రకారం జ్ఞానేశ్వర్. తపస్వి ఇద్దరూ కృష్ణాజిల్లాకు చెందినవారని. వీరి మధ్య గతంలో మనస్పర్ధలు ఉండటంతో తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన తన స్నేహితురాలి ఇంటికి వచ్చిందని జ్ఞానేశ్వర్ తెలుసుకొని తక్కెళ్ళపాడు గ్రామం శివారులో ప్రేమించిన యువతితో మాట్లాడుతూ ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరగడంతో ముందుగా తన పథకం ప్రకారం తపస్విపై దాడి చేయిటం జరిగిందని తెలిపారు.

## 'సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరాగా చేసుకునే.. సైబర్ నేరాలు'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 6, ప్రభాతవార్త : నేడు ప్రపంచీకరణలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిందో వాటిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలు కూడా జరుగుతున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మహిళలపై హింస నివారణ ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలు కూడా జరుగుతున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మహిళలపై హింస నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు మహిళలు బాలికలపై జరుగుతున్న అన్ని రకాల హింసను నివారించే ఉద్దేశ్యంతో నవంబర్ 25నుంచి అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం డిసెంబర్ 10వరకు 16రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు మహిళా కమీషన్ పేర్కొంది. ఇందులో భాగంగా మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ సహకారంతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కమీషన్ సెక్రటరీ వై.శైలజ మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరిగే సైబర్ నేరాలపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తూ వాటిపై తగు చర్యలు తీసుకుంటున్నామని



పేర్కొన్నారు.. జిల్లా లీగల్ సర్వీస్ అథార్టి సెక్రటరీ కె.రతన్‌కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం యొక్క ఉద్దేశ్యాలను విశిష్టతను వివరించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని వాటివలన ఎంత ఉపయోగం ఉందో అన్ని అనర్థాలకు కూడా కారణం అవుతుందని తెలియజేశారు. గుంటూరు సైబర్ క్రైమ్ ఎస్సై డి.వెంకటకృష్ణ, మహిళా అధ్యాయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ, ఓఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత టిజెపిఎస్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సాధికారత అధికారి మనోరంజని, దిశ న్యాయవాది ఏ.విజయలక్ష్మీ, జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సాధికారత కార్యాలయ సిబ్బంది విజయశ్రీ, నోడల్ అధికారి టి.శ్రావణి, ఈవో గౌరీశంకర్, సిడిపిఓ టి.శ్రీదేవి,, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పుకోసం అంబేద్కర్ కృషి

గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త : భారత సమాజంలో అన్నిమార్పులకోసం నిరంతరం కృషిచేసిన మహానీయుడు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిరంతరం సామాజిక ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి కృషిచేసిన మహోన్నత మానవమూర్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. స్థానిక అరండల్‌పేటలో అంబేద్కర్ 66వ వర్ధంతి సభ జరిగింది. కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా నాయకులు యర్రగుంట్ల సుజాతరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ ప్రసాద్, జెల్ది మోహన్, సిహెచ్ అంకయ్య, భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు రావినూతల కమల కుమారి, కె.ఎస్.బాజి, స్వప్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఏపి ఎస్సీ వెల్ఫేర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం

గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నిక మంగళవారం స్థానిక అరుండల్‌పేటలోని ఓ హోటల్లో జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య అధ్యక్షతన నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. జిల్లా అధ్యక్షులుగా వనమా వజ్రబాబు, ఉపాధ్యక్షులుగా సుదర్శనం రత్తయ్య, కోశాధికారిగా జయకర్, కార్యదర్శిగా ఎన్.క్రాంతి కుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన తదుపరి లాడ్జిసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళి ఆ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వనమా వజ్రబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను ప్రతి ఒక్కరూ మరువరాదని పేర్కొన్నారు. ఆయన సేవలు నిరంతరం నిరూపమానమైనవని కీర్తించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కార్యవర్గ సభ్యులు కూడా అంబేద్కర్ సేవలను కొనియాడారు.

## గుంటూరులో విచ్చలవిడిగా వ్యభిచారం!



**గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు సిటీ కొత్తపేట పోలీసు స్టేషన్‌పరిధిలో జోరుగా వ్యభిచారం సాగుతోందని సమాచారం అందుతోంది. కొత్తపేట స్టేషన్ పరిధిలో సుమారు 60 లాడ్జీలు ఉండగా అందులో సుమారు 15 చోట్లటున్నారు. కొందరు లాడ్జీల నిర్వాహకులు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి యువతులను వారం లెక్కలతో నగరానికి రప్పించి తిరిగి వారిని గమ్యస్థానాలకు చేర్చటం జరుగుతోందని తెలిసింది. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై

**తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి యువతులు వారానికి లెక్కకట్టి మళ్లీతిరిగి పంపటం !... మామూళ్ల మత్తులో పోలీసు అధికారులు..!**

జోరుగా వ్యభిచారం సాగుతోందని తెలిసింది. జిల్లా పోలీసు ఉన్నతాధికారి ఆదేశాలతో అడపాదడపా పలు లాడ్జీలపై తనిఖీలు నిర్వహించే సమయానికి ముందస్తు సమాచారం తెలుసుకుని నిర్వాహకులు జాగ్రత్తలు పడటం గమనార్హమని ప్రజలం పోలీసులు దృష్టిసారించి సిటీలో వ్యభిచారం జరగకుండా తనిఖీలు, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తాజా సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్‌మీడియా వైరల్‌అవుతోంది.

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

**- మైనార్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్**

**పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మైనార్టీ కమీషన్‌కు వన్నె తెచ్చే విధంగా పనిచేద్దామని కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ సహచర సభ్యులకు సూచించారు. పట్టణానికి చెందిన రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులు షేక్ సైపుల్లా ఛైర్మన్ కె.ఇక్బాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఇక్బాల్‌ను శాలువాతో సత్కరించారు. మైనార్టీ కమీషన్ సభ్యులుగా నూతనంగా నియమితులైన షేక్ సైపుల్లాను ఛైర్మన్ ఇక్బాల్ సత్కరించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసి ప్రభుత్వ, మైనార్టీ వర్గాల మెప్పు పొందే విధంగా వ్యహరిద్దామని సభ్యులతో చెప్పారు. మైనార్టీ కమీషన్ ద్వారా ఆయా వర్గాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించవచ్చో తెలుసుకొని శక్తివంచన లేకుండా పనిచేద్దామని కోరారు. అందుకు సభ్యులు కూడా తప్పకుండా మైనార్టీ వర్గాల అభ్యున్నతి, సమస్యల పరిష్కారానికి పనిచేసి కమీషన్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు తెద్దామని షేక్ సైపుల్లా చెప్పారు.



# ప్రభుత్వ చర్యలతో బీసీలకు ఆర్థికంగా..సామాజికంగా ఇబ్బందులు

**కొల్లిపర,డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చర్యలు కారణంగా బీసీలు ఆర్థికంగా..సామాజికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ బీసీ సెల్ అద్యక్షుడు గిరిగణేష్ పేర్కొన్నారు.ఇదేంఖర్మ బీసీలకు పేరుతో మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆద్వర్యంలో బీసీ నాయకులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిగణేస్ మాట్లాడుతూ 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిందేమి లేదన్నారు.వైసీపీ ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులను మళ్ళించి బీసీలను అన్యాయం చేసినట్లు చెప్పారు.దారి మల్లించిన బీసీ సబ్‌ప్లాన్ నిధులను బీసీల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలన్నారు. బీసీలను జగన్ ప్రభుత్వం అన్నివిధాల మోసం చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం తహశీల్దార్ నాంచారయ్యకు గిరిగణేష్ బీసీ నాయకులతో కలసి వినతి పత్రం అందజేసారు.కార్యక్రమంలో టీడీపీ సాధికార నూర్‌భాషా,స్టేట్ కమిటీ సభ్యుడు షేక్ బాజీ,బీసీ నాయకులు గడవర్తి సుబ్బయ్య,జొన్నాదుల మహేష్,కొల్లిపర శ్రీనివాసరావు,తాతా ఆంజనేయులు,కొండూరు బాబూరావు,దొంతగాని శ్రీనివాసరావు,కఠారి కిరణ్‌కుమార్,విస్సా రపు శ్రీను,వల్లభాపురపు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

**జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి**

**కొల్లిపర,డిసెంబరు 6 ప్రభాతవార్త:** స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సచివాలయ సిబ్బందికి జగనన్న స్వచ్ఛ సంకల్పంపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల పరి శుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్పం ధ్యేయమన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.అనంతరం జీపీటీసీ యాక్షన్‌ప్లాన్‌పై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో కేశవరెడ్డి పాల్గొని ప్రజా ప్రతినిధులకు గ్రామాభివృద్ధి పై ప్రణాళిక గురించి వివరించారు.సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసులు,ఈఓపిఆర్‌డి సమతావాణి,,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సత్కరించిన జడ్పీ వైస్ ఛైర్మన్

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** తెనాలి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా నియమితులైన గుంటూరు జడ్పీ వైస్ ఛైర్మన్ సొంఠి రెడ్డి నర్సిరెడ్డి మంగళవారం తెనాలి ఎమ్మెల్యే శివకుమార్‌ను కలసి శాలువా పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో ఏర్పడిన పరిశీలకులు సమర్ధ వంతంగా పని చేయాలని, రానున్న ఎన్నికల నాటికి పార్టీ ప్రతిష్టకు మరింతగా కృషి చేయాలని కోరారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# 18వ వార్డులో మాజీ మంత్రి ఆలపాటి జనజాగ్రతి

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** 18వ వార్డులో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి, అనేదానిపై జన జాగృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని, సామాన్య, పేద, బీర, బిక్క కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు వివేకవంతులుగా ప్రతి సమస్యను పరిశీలించి, తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళాలి

**బాపట్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:**

అంబేద్కర్ అశయాలను సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళినప్పుడే అయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహాని అయన 66వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంబేద్కర్ కుల,మత,వర్గ,వర్ణ విచక్షణ లేకుండా ప్రతి మనిషికి ఒకే విలువనిస్తూ విశాల భారత దేశాన్ని ఏకతాటిపై నిలిపే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించిన మహానుబావుడు అని అన్నారు.ప్రపంచ వేధావి,రాజా ్యంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అశయాలను నేటి యువత అదర్శంగా తీసుకోవాలని అన్నారు.సమాజంలోని ఆర్థిక అసమానతులు తొలగించిన మహామేధావి అంబేద్కర్ అన్నారు.



**ఎస్పీ కార్యాలయంలో :**

నేడు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం డాక్టర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ అన్నారు.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగాస్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఆయన రచించిన రాజ్యాంగము అనుగుణంగా మనమందరం ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కార్యాలయ సిబ ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో:**

నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రధాత డాక్టర బి.ఆర్.అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరే ంద్రవర్మ అన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్దగల ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రపంచ వేధావి,రాజా ్యంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అశయాలను నేటి యువత అదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. సమాజంలోని ఆర్థిక అసమానతులు తొలగించిన మహామేధావి అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం,సమాన అవకాశాలు రావాలన్న ధ్యేయంతోనే తెలుగుదేశం పార్టీ కృషిచేస్తుందన్నారు.అట్టడుగు,అనగారిన వారి జివితాలల్లో వెలుగులు నింపే విధంగా పనిచేస్తున్నామన్నారు.బాపట్ల నియెజకవర్గంలోని అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.. నేటి వైసిపి ప్రభుత ్వం అంబేద్కర్ కల్పించిన హక్కులను భంగం కల్పిస్తున్నారన్నారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,నాయకులువడ్లమూడి వెంకటేశ్వర్లు,,పల్లం సరోజని,దయాబాబు,విన్నకోట వీరయ్యానాయుడు,పరిశా రమేష్,మందపాటి అంద్రేయు,బూర్లె రమాసుబ్బారావు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో:**

దళితుల ఆశాజ్యోతి, రాజ్యాంగ ప్రధాత బిఆర్ అంబేద్కర్ అని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం డాక్టర్ అంబేద్కర్ కృషి ఫలితమేనన్నారు. ఆయన రచించిన రాజ్యాంగము అనుగుణంగా మనమందరం ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ చిన్న వయస్సు నుంచే ఎంతగానో శ్రమించి అర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికి వాటిని అదిగమిసూ ్ అనేక డీగ్రీలు పూర్తి చేశారన్నారు. ఆయన అంటరాని తనం నిర్మూలించడానికి,సమాజంలో ప్రజల మద్య ఐక్యత తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మణిభూషన్,మండల పార్టీ అద్యక్షులు కోకి రాఘవరెడ్డి,రాజా,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం రాజ్యాంగంలో అనేక హక్కులను కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివనారాయణ అన్నారు. అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వార్గల ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకురావడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎ సుజీత్,గొగన ఆదిశేషు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో:**

భారత రాజా ్యంగ నిర్మాణ,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ప్రపంచానికే స్పూర్తిదాయకం అని బిఎస్పి ఇంఛార్జ్ కాగిత కోటేశ్వరరావు అన్నారు.స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని అన్నారు. ఆయన రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, స్వాతంత్ర్యోద్యమనాయకుడు, భారత తొలిన్యాయశాఖామంత్రిగా పేరుగాంచి అందరి మన్నలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కె వినయ్ రాజ్,బడుగు ప్రభాకర్,రాజా రావు,సలగల చంటి బాబు,బి సాంబ శివరావు,దగ్గు మల్లి శ్రీకర్,గడ్డం ఎలియా,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**మాజీ సైనికుల ఆధ్వర్యంలో :**

నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రధాత డాక్టర బి.ఆర్.అంబేద్కర్ అని ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సాంబ శివరావు తెలిపారు.అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల కోసం తన సర్వశక్తులు ఒడ్డి అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి అంబెద్కర్ అని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన,పారదర్శకవంతమైన భారత జాతికి అంకితం చేసిన మహానుభావుడు అంబెద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియెషన్ సభ్యులు తోట దుర్గారావు,ఎ రామకృష్ణా రెడ్డి,ఎస్ శేషగిరిరావు,మస్తాన్‌వలి,శివరెడ్డి,ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.











అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పిస్తున్న నాయకులు అధికారులు

# ప్రతి ఒక్కరూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆయన ఆలోచనా విధానాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ భారతదేశానికి ఒక మహత్తరమైన రాజ్యాంగాన్ని అందించి ఎంతో మేలు చేశారన్నారు. నేడు కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ఆయన రచించిన రాజ్యాంగం అమలవుతుందంటే ఆయన ఎంతటి మేధావో వేరే చెప్పక్కలేదన్నారు. ఆయన ఆలోచనా విధానం, ఆయన సూచించిన మార్గం ఆయన్ను ప్రపంచ మేధావిగా చేశాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిక ఒక దిశా నిర్దేశం చేసిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అంబ్కేదర్ రాజ్యాంగాన్ని తుచ అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము),ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వట్టిప్రోలు రంగారావు, సర్పంచులు భవనం వంశీరెడ్డి, బొనిగల నాగమల్లేశ్వరరావు, జాలాది యానాదిరావు, యందేటి వెంకట సుబ్బయ్య, గూడవల్లి గంగాధరరావు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, మోపర్తి ప్రమీల, కుర్రా పాములు, గేరా సంజీవ్, మల్లెల రాజు తదితరులు పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో**

ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభ్యుదయానికి కృషి చేయాలని తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నలబొట్ల వాసు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అట్టడుగున వున్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధనకు, ఆయన సూచించిన మార్గంలో పయనించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్‌లోని పోరాట పటిమ, నిరంతర గ్రంథపఠనంతో ప్రతి ఒక్కరూ వివేకవంతులుగా మారవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవడం ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపవచ్చన్నారు. తొలుత వికలాంగుల సంక్షేమం సంఘం సభ్యులు అంబేద్కర్ చిత్రపటాన్ని తహశీల్దార్ కార్యాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వీఆర్వోలు, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు మురుగుల సాంబశివరావు, రాంబాబునాయక్, షేక్ మహబూబ్ సుబాని, జ్యోతి, జానీబాషా, కె.విజయ్‌కుమార్,శ్రీనివాసరావు, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**భారతీ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో**

భారతీ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించిన రోజులు, ఆనాటి పరిస్థితులు, తదితర విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు, తోట జనార్ధనరావు, తన్నీరు శివరామకృష్ణ, గోవాడ వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో**

భారత రాజ్యాంగ నిర్మాత తొలి కేంద్ర న్యాయశాఖామంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ ఛైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే దేశంలోని అన్ని కులాలకు రాజ్యాంగ హక్కు వచ్చిందన్నారు. అట్టడుగు వర్గాలను అభివృద్ధిలోకి తెచ్చేందుకు రాజ్యాంగంలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కే దక్కిందన్నారు. ప్రపంచ దేశాలు బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కొనియాడారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ కట్టమంగ సుబ్బారావు, వైస్ ఛైర్మన్ గుప్తా, పట్టణ వైసీపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, అద్దేపల్లి వెంకటస్వామి, షేక్ అబ్దుల్ ఖుద్దూస్, రెడ్డి శంకర్, దాతపూడి కోటేశ్వరరావు, అల్లంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో**

పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ మనకందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణరావు, మల్లిబోయిన గోపికృష్ణ, షేక్ నూరిబాబు, పత్తి శ్రీకాంత్, నాగరాజు, అశోక్, మిరియాల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిడిఓ కార్యాలయంలో**

భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా అధికారులు, పౌరులు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ రాజ్యాంగంలో సూచించిన విధంగానే ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో పాలన సాగుతుందన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యంత అతిపెద్ద రాజ్యాంగం మనదేనన్నారు. అలాంటి రచన చేసిన అంబేద్కర్ గొప్ప మేధావి, సంఘ సంస్కర్త అని చెప్పారు. అధికారులంతా అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ సమాజాన్ని ముందకు తీసుకెళ్ళే విధంగా చూడాలని కోరారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, సిబ్బంది పాల్గొన్నారు.













అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పిస్తున్న నాయకులు అధికారులు

# అనేక అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ పొన్నూరు నియోజకవర్గం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పొన్నూరు నియోజకవర్గం అనేక అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు, నంబూరు పంచాయితీలలో ఆరు కోట్లకు పైగా పంచాయితీ నిధులు దుర్వినియోగం అయ్యాయన్నారు. రేషన్ మాఫియాకు పొన్నూరు నియోజకవర్గం అడ్డాగా మారిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఓ వ్యక్తి హత్యకు రేషన్ మాఫియా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

కారణం అయిందన్నారు. పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను కక్షసాధింపులతో వైకాపా నాయకులు అర్హులకు మొండి చెయ్యి చూపిస్తున్నారన్నారు. టిడిపి హయాంలో నిర్మాణం చేసిన టిడ్కో ఇళ్ళను అర్హులకు అందించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు భూ పంపిణీ పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మైనింగ్ మాఫియాలో భాగస్వామిగా మారి అక్రమాలకు తెరలేపారన్నారు. అక్రమాలను అరికట్టాల్సిన మైనింగ్ అధికారులు పెద్ద ఎత్తున పెనాల్టీలు వేస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారని చెప్పారు. మైనింగ్ అక్రమాలను అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. నియోజకవర్గంలో మైనింగ్ పేరుతో జరుగుతున్న అక్రమాలను మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చ ంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా అక్రమాలపై చర్చ జరిగేలా చూస్తామన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను రాష్ట్ర ప్రజానీకం దృష్టికి తీసుకెళ్ళి ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో అడుగడుగునా ఎండగడతామన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 8వ తేదీన "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం లో పాల్గొంటున్నారని, ప్రజానీకం, అభిమానులు, కర్షకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 9వ తేదీ ఉదయం 9గంటలకు ముస్లీం మైనార్టీ నాయకులతో చంద్రబాబునాయుడు సమావేశం అవుతారని, ఆ సమావేశంలో మైనార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొని విజవయంతం చేయాల్సిందిగా నరేంద్రకుమార్ కోరారు. సమావేశంలో నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు,ఎద్దు సోంబాబు, మొవ్వా వెంకటకృష్ణయ్య, పఠాన్ అహమ్మద్‌ఖాన్, లక్ష్మీనారాయణచౌదరి పాల్గొన్నారు.

# వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**వినుకొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని వైకాపా కారా ్యలయంలో ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారని కొనియాడారు. అట్టడుగు అణగారిన వర్గాలు, నిమ్నజాతుల ప్రయోజనాలకు అంబేద్కర్ అహర్నిశలు



శ్రమించారన్నారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**వినుకొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా తెదేపా నాయకులు స్థానిక ఆర్టిసి డిపో వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశం గర్వపడే మహనీయులు అంబేద్కర్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ఆయన స్ఫూర్తిగా తెదేపా ముందుకు కొనసాగుతు ందన్నారు.



కార్యక్రమంలో తెదేపా నాయకులు సీనియర్ నా ్యయవాది పి. సైదారావు, పల్లమీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, పుండ్ల నరసింహారావు, పాలెపోగు బాల గురవయ్య, సంపెంగుల ప్రసాద్, నా ్యయవాదులు రామకోటేశ్వరరావు, సిద్దయ్య, ఏడుకొండలు, బచ్చు అంజిరెడ్డి, రోడ్డా వీరాంజనేయరెడ్డి, గన్నమనేని వెంకయ్య, మీసాల మురళీకృష్ణయాదవ్, సౌదాగర్ జానీబాషా, అజీజ్, ఆయూబ్‌ఖాన్, గోవిందరాజులు, చల్లా శ్రీను, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలు తెదేపాలో చేరిక......

**నూజెండ్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు గ్రామంలో ఎసీ ్స కాలనీకి చెందిన పలు కుటుంబాలు తెదేపాలో చేరాయి. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా జీ.వీ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జీ.వీ సమక్షంలో తెదేపాలో చేశారు. చేరిన వారికి జీ.వీ



పార్టీ కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. వైకాపా అసమర్ధ పాలన వల్ల ప్రజలు విసుగుచెంది అభివృద్ధి కాంక్షిస్తూ స్వచ్ఛందంగా తెదేపాలో చేరుతున్నారని జీ.వీ అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఈపూరు, డిసెంబర్6, ప్రభాతవార్త:** ప్రభుత ్వం రైతు సమస్యలు పరిష్కరించడంలో, నకిలీ విత్తనాలు నియంత్రించడంలో విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము అన్నారు. మండలంలోని ఊడిజర్ల గ్రామంలోని మిరప పంట పొలాలను ఆయన



మంగళవారం పరిశీలించారు. నకిలీ మిరప నారు వల్ల పంట దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సీపీఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 16ఏళ్ళుగా దీక్షా స్వాములకు సద్ది వితరణ

**నూజెండ్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని శ్రీ రామనని సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో నూజెండ్ల అయ్యప్ప సేవా సంఘం గత 16 ఏళ్ళుగా దీక్షా స్వాములకు అన్నదాన కార ్యక్రమం నిర్వహిస్తుంది. నూజెండ్ల



గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన దీక్షా స్వాములు ప్రతి రోజు ఇక్కడ సద్ది స్వీకరిస్తున్నారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని నిర్వాహక బృందం తెలిపారు.

# ఎస్‌బిఐ, ఏడిబి నందు రుణాలపై రైతు అవగాహన సదస్సు

**వినుకొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** వినుకొండ ఎస్‌బిఐ ఏడిబి బ్యాంకు నందు రుణ సదుపాయాలుపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ బ్యాంకు బ్రాంచి మేనేజర్ టి.వి కరుణాకర్, ఒంగోలు ఆర్బివో చీఫ్ మేనేజర్ క్రెడిట్ రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు ద్వారా పంట రుణాలు, ముద్రణ, డెయిరీ రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని రైతులు, చిరు వ్యాపారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేయడంలో ఎంతో సంతృప్తి

## డాక్టర్ కాకాని సురేంద్రబాబు

**వినుకొండ, డిసెంబర్6, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేయడంలో ఎంతో సంతృప్తి, ఆనందం పొందవచ్చు అని జయతి హాస్పటల్ అధినేత డాక్టర్ కాకాని సురేంద్రబాబు అన్నారు. పాత శివాలయంలో మాలధారణ స్వాములకు సద్ది వితరణ కార్యక్రమం డాక్టర్ కాకాని సురేంద్రబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. స్వాములకు స్వయంగా సద్ది వడ్డించారు.



ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ సురేంద్రబాబును ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాకాని వీరాంజనేయులు, గురు స్వాములు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,



# వైఎస్సార్ జగనన్న భూ హక్కు - భూ రక్ష పథకం అన్నదాతలకు వరం

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** వైఎస్సార్ జగనన్న శాశ్విత భూ హక్కు - భూ రక్ష పథకం అన్నదాతలకు వరమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరు శంకరరావు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లు అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అన్నదాతలకు భూ హక్కు పత్రాలను అందజేసి వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా భూమి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ కార్యక్రమం మేలు చేస్తుందన్నారు. బ్రిటీష్ కాలం నాటి భూమి సర్వేని తిరిగి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్క పైసా కూడా రైతు చెల్లించకుండా మిల్లీ మీటర్ భూమి తేడా లేకుండా సర్వే ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గ్రామాలలో అత్యధికంగా భూమి వివాదాలు ఉంటాయన్నారు. అటువంటివి రాకుండా రీ సర్వే పేరుతో ప్రభుత్వం మహాయజ్ఞం చేస్తుందన్నారు. సర్వే చేసే సమయంలో ఏదైనా సమస్యలు వస్తే అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. రైతులు సంతోషంగా ఎటువంటి వివాదాలకు వెళ్ళకుండా ఉండేందుకే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని వారు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, ఎంపిపిలు, మార్కెట్‌యార్డు ఛైర్మన్‌లు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరు శంకరరావు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తదితరులు

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో...**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, మల్లెల అశోక్, పౌలు, అచ్చి శివకోటి తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో...**జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్, గొట్టిపాటి జనార్ధన్, పూర్ణచంద్రరావు, జగ్గారావు, రఫీ, ఎస్.కె.జిలానీమాలిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీతోనే బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రాజ్యాంగం సక్రమంగా అమలు కావడం లేదని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ఆశయసాధనకు దశాబ్దాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశంలో అసమానతలు తొలగాలంటే కేంద్రంలో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడాలని పిలుపునిచ్చారు.

**మాలమహానాడు, పి.వి.రావు కమిటీ ఆధ్వర్యంలో...**మాలమహానాడు, పి.వి.రావు కమిటీ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్, పదమొత్తం రామారావు, రమేష్, ఆనంద్ తదితరుల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



అంబేద్కర్ రాసిన పుస్తకాలు చదవాలని, ఆయన మార ్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా అందరూ గుర్తించారని తెలిపారు. దేశంలోనే కాక ప్రపంచం అంతటా ఆయనను కీర్తిస్తారని తెలిపారు. ఆయన ఆశయాల కోసం పని చేస్తామని మీరయ్య తెలియజేశారు.

**నరసరావుపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**నరసరావుపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు భవనాల ఆవరణలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలహనుమంతారెడ్డి, సుబ్బారావు, విజయ్‌కుమార్, మల్లెల అశోక్, నారపరెడ్డి, సాంబశివరావు, ఆనంద్‌కుమార్, జి.వి.సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో నాయకులు గూండాల నగేష్, అన్నవరపు బాబు, నాగరాజు, జాని, సైదులు, సాగర్ తదితరుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ సమాజం కోసం పని చేశారని తెలిపారు. ఎవరికీ హాని చేయకుండా ఉద్యమాలను నడిపారని తెలిపారు. అసమానతలపై పోరాడిన యోధుడు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఈ సందర్భంగా ఎమ్మార్పీయస్ నాయకులు పిలుపునిచ్చారు.

# పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాపై ఎమ్మెల్యే ఆగ్రహం

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో సక్రమంగా పారిశుద్ధ్యం లేదని, మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం పట్టణంలోని 18,21,22,24 వార్డుల్లో ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వార్డుల్లో శానిటేషన్, మంచినీటి సరఫరా, డ్రైన్లు, ప్యాచ్ వర్కులను పరిశీలించారు. పారిశుద్ధ్య సమస్య అత్యధికంగా ఉందని స్థానికుల



నుండి ఫిర్యాదులు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వార్డుల్లో చెత్త తరలించడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది పనితీరు సక్రమంగా లేదన్నారు. వార్డుల్లోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. రామిరెడ్డిపేట, ఏంజల్ టాకీస్, గాంధీపార్కు ప్రాంతాల్లో చెత్తను ఎందుకు తరలించడం లేదని ప్రశ్నించారు. ఎక్కడికక్కడే చెత్త తొలగింపు లేకపోవడంతో దుర్గంధం అధికంగా వస్తుందని, ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతాయన్నారు. ఆయా వార్డుల్లో శానిటేషన్ సమస్యను 24 గంటల్లోపు పరిష్కరించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఎం.ఇ.శ్రీనివాసరావు, డి.ఈ.శ్రీనివాసరావు, ఆయా వార్డు ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పనితీరు అభినందనీయం

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పనితీరు, సహకారం అభినందనీయమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నకృష్ణ, హోంగార్డుల ఆర్.ఐ.రవికిరణ్ మంగళవారం 60వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పెరేడ్ కమాండర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్‌శాఖలో సుదీర్ఘంగా



విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ చూపిన ఏడుగురు హోంగార్డులకు సేవా పతకాలను ఎస్పీ అందజేశారు. అదే విధంగా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు నగదు చెక్కులను అందజేశారు. హోంగార్డుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అండగా నిలుస్తామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, సి.ఐ.ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో రైతులకు అన్యాయం

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం ఆల్ ఇండియా కిసాన్‌సభ 35వ జాతీయ మహాసభలు కేరళలో డిసెంబర్ 13 నుండి 16వతేదీ వరకు జరుగుతున్న సందర్భంగా రైతుల అమరుల జ్యోతి నరసరావుపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. అన్నదాతలు రాష్ట్రంలో వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులకు ఎక్కడ చూసినా



మోసం ఎదురవుతుందన్నారు. ప్రభుత్వం అండగా నిలవాల్సిందిపోయి వారికి వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వారి విధానాలు ఉన్నాయన్నారు. ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతుందన్నారు. విత్తనం నాటిన దగ్గర నుండి పంట ఇంటికి చేరి అమ్ముకునే వరకు అడుగుడుగునా రైతులు దగా పడుతున్నారని తెలిపారు. ఎరువులు, విత్తనాలలో సైతం కల్తీ జరుగుతుందన్నారు. అదే విధంగా రైతులు తమ పంటను అమ్ముకునేందుకు సైతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రైతు కుటుంబాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, డాక్టర్లు, లాయర్లు అన్నదాతలకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపాలరావు, సాగర్, కృష్ణప్రసాద్, టి.ప్రకాశన్, కృష్ణయ్య, రాధాకృష్ణ, రామారావు, లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.కె.జిలానీమాలిక్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సైకిల్ పాలన రావాలి

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైకిల్ పాలన రావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డు పరిధిలో ఉన్న ప్రకాష్‌నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



తెలుగుదేశం పార్టీ నాయకులకు అన్ని ప్రాంతాలలో మహిళలు, యువత, అన్నివర్గాల వారు ఘనంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వైకాపా ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని తెలియజేశారు. ప్రజల అభిప్రాయాన్ని రాసుకొని వారి మొబైల్ నుండి 9261292612 నెంబర్‌కు మిస్‌డ్ కాల్ ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలలో జగన్ రాష్ట్రాన్ని ముంచేశారని విమర్శించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం లేదన్నారు. దీంతో యువతకు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, షరీఫ్, శంకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. యల్లమంద గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.నాసరయ్య, బొల్లు వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, హెచ్ఎం వై.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు ట్రస్ట్ సహకారాన్ని అందుకొని ఉన్నతంగా ఎదగాలని, జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు.

# ఈశ్వర్ కళాశాలలో ముగిసిన క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో షేక్ దాదాసాహెబ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 6వ రోజు మంగళవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్యఅతిథిగా బ్యాంక్ జోనల్ మేనేజర్ జి.ఎస్.డి.ప్రసాద్ హాజరయ్యారు. వారితో పాటు కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు ఫైనల్ మ్యాచ్‌ని పర్యవేక్షించారు. పోటీలో వాగ్దేవి కళాశాల జట్టు రన్నర్స్‌గా, ఎస్.కె.ఆర్.బి.ఆర్.కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ ఓ.నాగేశ్వరరావు విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అతిథులు మాట్లాడుతూ ఇటువంటి టోర్నమెంట్‌లలో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.



## 37వ వార్డులో ఎమ్మెల్యే శివకుమార్ గడపగడపక మన ప్రభుత్వం

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** స్థానిక 37వ వార్డులో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రజల నుండి పలు విజ్ఞప్తులు ఆయన దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల తాము సంతోషంగా ఉన్నామని, ఆ ప్రాంత



మహిళలు ఎమ్మెల్యే శివకుమార్‌కు హారుతులు పట్టారు. ఈ సందర్భంగా కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని వారిని ప్రశ్నించగా వారు ఎమ్మెల్యే శివకుమార్‌కు అందుతున్నాయని సమాధానం ఇచ్చారు. సంతృప్తి చెందిన ఆయన ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్,పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** ఈనెల 21న ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్న జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్‌ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ యువతి యువకులలో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించి క్రీడా రంగాన్ని జిల్లా రాష్ట్ర, దేశ స్థాయికి ఎదిగే విధంగా క్రీడలు ఉపయోగడపతాయన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కోతముక్క శిబిరాలపై మెరుపు దాడులు

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** మండల పరిధిలోని గుడివాడ గ్రామ శివారులో బకింగ్ హామ్ కాలువ కట్ట వెంట కోతముక్క ఆడుతున్న విశ్వసనీయ సమాచారంపై మంగళవారం తెనాలి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో పథకం ప్రకారం మెరుపు దాడులు నిర్వహించి కోతముక్క ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వాద్ద నుండి రూ.1,01,460లు, ఐదు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కోతముక్క, పేకాట ఎవరు ఆడిస్తున్నారనేదానిపై పోలీసులు కూపీ లాగే పనిలో ఉన్నారు. గుంటూరు,



శేకూరు, అనుమర్లపూడి, చుండూరు, దుగ్గిరాల, తెనాలి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి రహస్యంగా ఆడటం ఆటగాళ్ళకు వెన్నతో పెట్టిన విద్యలాగుంది. తాము పారదర్శకంగా విచారిస్తున్నామని బాధ్యులైన వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే కోడిపందాలు, ఇతర చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## అణగారిన వర్గాల ప్రజల గుండెచప్పుడు డాక్టర్ అంబేడ్కర్

**మంగళగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మంగళగిరి బిసిసంక్షేమ సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్థంతి కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్,నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి అన్నం నాగబాబు,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఆలా శివాజీ,తిరువీధుల కిరణ్,మహిళా విభాగ నాయకురాళ్ళు కాగితాల స్వాతిగౌడ్ ,మరీదు పుష్పాంజలి,కాటూరి పావని, ఆకురాతి శివనాగకుమారి తదితరులు పాల్గొన్నారు.







**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కమీషన్ కార్యాలయంలో**

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్థంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కమీషన్ కార్యాలయంలో మైనార్టీస్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ అంబేడ్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైస్ ఛైర్మన్,కమీషన్ మెంబర్స్‌ను ఘనంగా సత్కరించారు.రాష్ట్ర మైనార్టీ కమీషన్ వైస్ ఛైర్మన్ డాక్టర్ జాషువా డానియెల్,కమిషన్ మెంబర్స్ జితేందర్ జిత్ సింగ్,షేక్ సైపుల్లా,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జనసేన కార్యాలయంలో**

మంగళగిరి నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్థంతిని ఘనంగా నిర్వహించారు.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు ఆయన సేవలను కొనియాడారు.జనసేన మంగళగిరి నగర అధ్యక్షులు మునగపాటి మారుతీరావు మాట్లాడుతూ సమాజంలోని పేద,బడుగు,బలహీన వర్గాల వెనుకబడిన,పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కో-ఆర్డినేటర్ మునగపాటి మారుతీరావు,రాష్ట్ర కార్యదర్శి విజయ్‌శేఖర్,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లిని కమ్మేసిన పొగమంచు

**దాచేపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలాన్ని మంగళవారం ఉదయం 5గంటల నుండి పొగమంచు కమ్మేసింది.పొగ మంచు కమ్ముకోవడంతో రహదారులు కనిపించని పరిస్తితి నెలకొంది.పైనుంచి మంచు కురుస్తుందా



అనే రీతిలో పట్టణంలో వున్న గృహాలు కూడా కనిపించకుండా పొంగమంచు కమ్మేసింది.పొంగమంచు కమ్మేయడంతో ఆటోలు,లారీలు,బైకులు,అన్ని వాహనాలు హెడ్‌లైట్లు వేసికొని నెమ్మదిగా వెళ్ళాల్సిన పరిస్తితి ఏర్పడింది.ఎన్నడూ లేని విధంగా పొంగమంచు కమ్మేయడంతో దగ్గరున్న మనిషికూడా కనిపించలేదు.ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు పొగమంచు దాచేపల్లి పట్టణాన్ని కమ్మేసింది.

# అన్ని రంగాల్లో బాపట్లను అభివృద్ధి చేసే విధంగా అధికారులు కృషి చేయాలి

-జిల్లాలో అక్వా రంగాన్నిఅభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు -జిల్లాలో ధళారి వ్యవస్థ లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి -జగనన్న లేఅవుట్‌లలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

**బాపట్ల,డిసెంబర్6,ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం డిఆర్‌సిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు జిల్లాలో గడప గడపకు మన భ్రుత్వం కార్యక్రమంలో విజయవంతంగా జరుగుతుందన్నారు. గడప గడపకు కార్యక్రమంలో మంజూరు చేసిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో అక్వా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలోవ్యవసాయ రంగానికి ఇబ్బ ంది లేకుండా సాగర్ కాల్వలు,కృష్ణా,పచ్చిమ డేల్టా కాలవల ద్వారా రైతాంగానికి సాగునీటిని అందిస్తున్నామన్నారు. జిల్లాల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులను అదుకుంటుందన్నారు.జిల్లాలో కరీఫ్ పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయన్నారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు వరి కోతలు ప్రస్తుతం కొన్ని రోజులు వాయిదా వేసుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1లక్ష40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.దళారి వ్యవస్థ లేకుండా రైతులక గిట్టుబాటు ధర కల్పించి ఆర్‌బికేల ద్వారా ధాన్యం కోనుగోలు చేయాలని అధికారులను అదేశించటం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో నాడు నేడు కార్యక్రమంలో గ్రామ సచివాలయ భవనాలు,ఆర్‌బికేలు,విలేజ్ హెల్త్ క్లీనిక్,బల్క్ మిల్క్ యూనిట్స్ నిర్మాణాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం కింద సాగునీటి కాలువల పనులు చెపట్టడానికి టెంటర్లు పిలవడం జరగిందని త్వరలో పనులు ప్రారంబించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో పంచాయితీరాజ్ శాఖ ద్వారా రోడ్లు అబివృద్ధి చేయడానికి అంచనాలు తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్‌బి రోడ్డు మరమత్తులు చెపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలో గృహనిర్మానాల పునాదు వేయడానికి అదనపు సహాయం కోసం ప్రభుత్వాన్ని డిఆర్‌సిలో అమోదించి పపించటం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో ప్రాథమిక ఆరోగ ్య కేంద్రాల్లో అవసరమైన వైద్యులు,సిబ్బ ందిని నియమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.జగనన్న లేఅవుట్‌ల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు.జిల్లాలో నిషేధ జాబితాలో ఉన్న 2682 వేల ఎకరాల భూములకు పిఓటి నుంచి విముక్తి కలి ్పంచామన్నారు.డ్రొన్ సర్వే చెపట్టి భూహక్కు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అంబేద్కర్ 66వ వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు,మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ,చీరాల శాసనసభ్యులు కరణం బలరాం, ,అద్దంకి ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య,పర్చూరు ఇన్‌చార్జ్ రావి రామనాదంబాబు,జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,పాల్గొన్నారు.





డిఆర్‌సిసి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున

# నియోజకవర్గంలో సామాజిక న్యాయం ఎక్కడ..?

- సీఎం జగన్మోహనరెడ్డి వాగ్దానం ఇక్కడ వర్తించదా..? - వివిధ సామాజిక వర్గాల్లో మెదులుతున్న మాట!

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మనందరి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం వర్తింపచేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రజా సంకల్పయాత్రలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి చెప్పిన మాటలు పొన్నూరు నియోజకవర్గానికి వర్తించవా? అని పలువురు నాయకులు ప్రశ్నిస్తున్నారు. నామినేటెడ్ పదవులు, నామినేషన్ వర్కుల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రధాన్యత ఇస్తామని చెప్పిన జగన్ ఆ వైపుగా అడుగులు వేయడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు నామినేటెడ్ పదవుల పందేరంలో అన్యాయం జరుగుతుంద ని పలువురు ఆరోపిస్తున్నారు. పొన్నూరు నియోజకవర్గంలో మరీ ముఖ్యంగా పొన్నూరు మండలంలో ఏడు వ్యవసాయ పరపతి సంఘాలు (సొసైటీలు) ఉంటే వాటికి ప్రభుత్వం ఇంత వరకు ఎన్నికలు నిర్వహించలేదు. ఆ సొసైటీలకు త్రీ మెన్ కమిటీని ప్రభుత్వం నియమించింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కమిటీ కాలపరిమితిని రెన్యూవల్ చేస్తూ వస్తోంది. ఈ ఏడు సొసైటీలతో పాటు చేబ్రోలు మండలంలో ఒక సొసైటీ ఉంది. ఈ ఎనిమిది సొసైటీలలో ఏ ఒక్క సొసైటీకైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలను నియమించారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ సామాజిక న్యాయం చేయకుండా బీసీ సదస్సులు అని చెప్పుకుంటూ ఊదరకొడితే ఒరిగేదేముంద ని పలువురు బీసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీలకు నియమించిన త్రీమెన్ కమిటీ ఛైర్మన్ పోస్టులకు బీసీలు పనికిరారా? అని ఆయా వర్గాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వస్తే చెప్పినట్లే న్యాయం జరుగుతుం దనుకున్న బీసీలకు అన్యాయం జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పలు దేవాయాలకు నియమిం చిన ఛైర్మన్ పోస్టులో కూడా బీసీలకు అన్యాయం జరిగిందంటున్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొంటూ వారికి సముచితస్థానం కల్పించడం లేదనే అభిప్రాయం ఆయా వర్గాల్లో ఉంది. వ్యవసాయశాఖలో కూడా పలు నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు స్థానం కల్పించకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఎప్పటి నుంచో పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులకు న్యాయం జరగడంలేదనే ఆవేదన కూడా ఆయా వర్గాల్లో ఉంది. టిడిపి, జనసేన పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రధాన్యత ఇస్తూ వారికే నామినేటెడ్ పోస్టులు కట్టబెడుతున్నారని, పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంట నడిచిన వారికి మొండి చేయి చూపుతున్నారనే అభిప్రాయం బీసీ వర్గాల్లో బలంగా ఉంది. అగ్రవర్ణాలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అడుగులేస్తుందనే విమర్శ ఆయా వర్గాల నుంచి వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ఆలోచించి ఆయా సామాజిక వర్గాలకు న్యాయం జరిగే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో ప్రధాన్యత ఇవ్వాలని నాయకులు కోరుతున్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**తెనాలి, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** అంబేద్కరిజం అంటే ఆకలితో ఉన్నవాడికి తిరుగుబాటు నేర్పిన పదమని పట్టణ ప్రముఖ న్యాయవాది కంచర్ల కోటేశ్వరరావు అఆన్నరు. మంగళవారం మల్లెపాడులో రెడ్స్ సంస్థ డైరెక్టర్ తురిమెళ్ళ మోహనరావు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వృద్ధులు, మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి డాక్టర్ కారుమంచి రవికుమారన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ శాస్త్రీయమైన బుద్ధిజం ద్వారా పంచ సూత్రాలను ఆచరించి, బైద్ధ ధర్మాన్ని స్వీకరించారని, సైన్స్ పరమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ విజ్ఞాన రంగం వైపు దృష్టి మరల్చి ముందుకు కదలాలన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యాన్ని కులాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, ఎక్స్ ఎన్‌పిటిసి పిలపాటి సురేష్, సీనియర్ న్యాయవాది పి.విజయ్‌కుమార్, కంచర్ల శేషు, రత్నరాజు శివరామకృష్ణ, రెడ్స్ సంస్థ కన్వీనర్ కొలుకుపల్లి అనసూయమ్మ, దళిత లిబరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సురేష్, పి.పున్నయ్య, సిహెచ్ ఇజ్రాయిల్, గుమ్మడి ప్రకాష్‌రావు, అందే శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 2023క్యాలెండర్‌ను ఆవిష్కరించి, మోహనరావు దంపతులను ఘనంగా సత్కరించారు..

భారతదేశానికి సర్వసత్తాక రాజ్యాంగ రూపొందించి జాతికి అంకితం చేసిన బాబాసాహేబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. అంబేడ్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయకపోతే ఈ దేశ పరిస్థితి ప్రస్తుత పరిస్థితికి పూర్తి భిన్నంగా ఉండేదని, ఆ మహనీయుడు రాజ్యాంగం రాయబట్టే నేడు రాజకీయ పదవుల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి అక్కిదాసు కిరణ్‌కుమార్, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఎఎఫ్ కార్యాలయంలో**

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఎఎఫ్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీధర్, ఎఐఎఫ్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు మధిర సురేష్‌బాబు, కన్వీనర్ కంచర్ల కోటేశ్వరరావు, గుమ్మడి రవిరాజు, కె.చంద్రశేఖర్, కె.భాస్కర్, జె.రామారావు తదితరులు పాల్గొన్నారు.







# రైతులకు ఇబ్బందులేకుండా వరిధాన్యం సేకరణ

**-అధికారులకు కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఆదేశం**

**మంగళగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా వారి నుండి వరి ధాన్యం సేకరణ సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న వారి ధాన్య సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి,అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి పరిశీలించారు.వరి ధాన్యం సేకరణలో ఏమైనా ఇబ్బందులున్నాయా అని అక్కడున్న రైతులను కలెక్టర్ అడిగారు.గ్రామ రైతు భీమిరెడ్డి అంజిరెడ్డి కలెక్టర్‌కు వివరిస్తూ తాను రెండున్నర ఎకరాల్లో వరి పంట పండించడం జరిగిందని,ఒక ఎకరాకు 32బస్తాలు రాగా,ఒక్కొక్క బస్తా 75కేజీల ప్రకారం వరి ధాన్యాన్ని ఈ సేకరణ కేంద్రానికి ఇవ్వడం జరిగిందన్నారు. హమాలీలను,ట్రాన్స్‌పోర్టు కొరకు ట్రాక్టర్లను రైతులు పెట్టుకున్నారని ,వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు అయిన ఖరుచను చెల్లించడం జరుగుతుందని అగ్రికల్చర్ అధికారిణి శైలజారాణి కలెక్టర్‌కు వివరించారు.కొంతమంది ప్రైవేటు వ్యక్తులు 77కేజీల వరి ధాన్యాన్ని రూ.1150ల నుండి రూ.1200ల వరకు కొంటామని తెలుపుతున్నట్లు రైతులు కలెక్టర దృష్టికి తీసుకొచ్చారు.ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకు క్వింటాలుకు గ్రేడ్ ఏ రకం రూ.2060లు సాధారణ రకానికి రూ.2040లు ఇస్తున్నందున ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర ఎక్కువగా ఉందని ఇది రైతులకు ఎంతోమేలు కలిగిస్తుందని రైతులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. రైతులు కోసిన వరి ధాన్యాన్ని సమీప ప్రాంతంలో ఆరబెట్టు కోవడానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు .ఇందుకు సంబంధించి సచివాలయానికి ఎదురుగా ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన గ్రామ పార్కు స్థలాన్ని కలెక్టర పరిశీలించడం జరిగింది.వరి ధాన్య సేకరణకు సంబంధించి నిర్వహిస్తున్న రిజస్టర్లు,రికార్డులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించడం జరిగింది.రైతు నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్దేశించిన 21రోజుల్లోపు ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేయడం జరుగుతుందని కలెక్టర్ రైతులకు ఈ సందర్భంగా వివరించడం జరిగింది.కార్యక్రమంలో మంగళగిరి తహసీల్దార్ రామ్ ప్రసాద్,ఎంపిడివో రామ్ ప్రసన్న,అగ్రికల్చర్ అధికారిణి శైలజారాణి,మార్కెటింగ్ శాఖ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## రైతులకు,వ్యవసాయ కార్మికులకు 5వేలరూపాయలు పెన్షన్ చెల్లించాలి

**దాచేపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త:** రైతుసంఘం జాతీయ మహాసభలు సందర్బంగా నిన్న తెలంగాణలోని దొడ్డి కొమరయ్య స్వగ్రామం నుండి మొదలైన రైతుల అమర జ్యోతి యాత్ర బంగ్లా సెంటర్‌కు మంగళవారం చేరుకుంది. రైతు సంఘం నాయకులు బంగ్లా సెంటర్ వద్ద గల తెలంగాణా సాయుధ పోరాట అమరవీరుల పుస్తకం దగ్గరికి వెళ్ళి నివాళులు అర్పించారు.అనంతరం బంగ్లా సెంటర్ నుండి తంగేడు రోడ్డు వరకు యాత్ర నిర్వహించారు.ఈ కార్యాక్రమంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణా నుండి మొదలై ఆంధ్రా,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలను కలుపుకొని కేరళ రాష్ట్రం వరకు జరుగుతందని అన్నారు.రైతులకు,వ్యవసాయ కార్మికులకు 5వేలరూపాయలు పెన్షన్ చెల్లించాలని,స్వామినాథన్ సిఫార్సులు అమలుచేసి రైతులకు గిట్టుబాటు చట్టం అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేసారు.లేనియెడల దేశవ్యాప్త మరొక రైతాంగ ఉద్యమం నడుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యాక్రమంలో రైతు సంఘం నాయకులు స్దానిక ప్రజాసంఘీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ హ్యాకర్ల ఐసిఎంఆర్‌పై ఆరువేలసార్లు దాడులు



**న్యూఢిల్లీ, డిసెంబరు6:** దేశ రాజధానిలోని ప్రఖ్యాత ఆసుపత్రి ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగి సర్వర్లు డౌన్ అయిన విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. రెండు వారాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో సర్వర్లు పని చేయడం లేదు. ఇప్పుడు మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలోని అత్యున్నత వైద్య వ్యవస్థలే లక్ష్యంగా దుండగులు సైబర్ దాడులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఎయిమ్స్ తర్వాత భారతీయ వైద్య పరిశోధన మండలి పై సైబర్ దాడికి యత్నించారు హాకర్స్. ఐసిఎంఆర్ వెబ్‌సైట్‌పై సుమారు 6 వేల సార్లు దాడి చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఐపి అడ్రస్ ద్వారా ఆన్‌లైన్‌లో ట్రేస్ చేయగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న హాంకాంగ్‌కు చెందిన ఐపిగా తేలిం దన్నారు అధికారులు. అయితే అప్డేటెడ్ ఫైర్‌వాల్, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవటం ద్వారా ఐసిఎంఆర్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురికాలేదని స్పష్టం చేశారు అధికారులు. హ్యాకర్స్ 6 వేల సార్లు ప్రయత్నించినా వారి దుశ్చర్య ఫలించ లేదన్నారు. మరోవైపు ఢిల్లీ ఎయిమ్స్ ముందు ఉన్న సఫ్దార్ గంజ్ ఆసుపత్రిపై డిసెంబర్ 4న సైబర్ దాడి జరిగింది. అయితే ఎయిమ్స్‌తో పోలిస్తే నష్టం తక్కువే నని అధికారులు తెలిపారు. ఒక రోజంతా తమ సర్వర్ పని చేయలేదని ఆసుపత్రి వైద్యులు బిఎల్ శెర్వాల్ తెలిపారు. ఎన్ఐసి కొన్ని గంటల్లోనే సేవలను పునరుద్ధరించినట్లు చెప్పారు.

# ప్రపంచంలో 65.06 కోట్ల మందికి కరోనా
## 66.48 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, డిసెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.06 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.48 లక్షలమంది చనిపోయారు. మరో 37,125 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.74 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.65కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో 23.93 కోట్లమందికి వైరస్‌సోకి 19.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.35 కోట్లవరకూ నమోదుకాగా మరో 38.73లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.95 కోట్లమందికి కరోనాసోకి 15.66 లక్షలమందిచనిపోయారు. మరో 8698 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 20.04కోట్లమందికి కరోనాసోకి వారిలో 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 79.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాలో మొత్తం 6.54 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా 13.37 లక్షల మంది చనిపోయారు.

రికవరీలు 6.32కోట్లకు పైగా నమోదుకాగా మరో 8,36,930 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,125 మంది చని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,35,854 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.31కోట్లవరకూ కరోనా బాధితులున్నారు.

# ఆందోళనలకు దారితీసిన కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం



## మహారాష్ట్ర నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు

**బెంగళూరు, డిసెంబరు6:** కర్ణాటక, మహారాష్ట్రల మధ్య సరిహద్దు వివాదం మరింత ముదిరింది. సరిహద్దు ప్రాంతం బెళగావిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటక రక్షణ వేదిక ఆధ్వర్యంలో బెళగావిలో ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నంబర్ ప్లేట్స్ ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు చేపట్టారు ఆందోళనకారులు. ఓ లారీ అద్దాలు పగులగొట్టిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్య మాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. కర్ణాటక రక్షణ వేదిక్‌కు చెందిన ఆందోళనకారులు సుమారు 400 మంది కర్ణాటక జెండాలు పట్టుకుని ధార్వాడ్ జిల్లా నుంచి బెళగావికి వెళ్లి నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే మహా రాష్ట్ర వాహనాలపై రాళ్లు రువ్వారు. పుణె నుంచి బెంగళూరు వెళుతున్న ఓ లారీ విండ్‌షీల్డ్, అద్దం ధ్వంస మైంది. ఈ క్రమంలో భారీగా బలగాలను మోహరించింది ప్రభుత్వం. అయినప్పటికీ పోలీసుల మాట పట్టించుకోకుండా రోడ్లపై బైఠాయించారు. మహారాష్ట్ర, కర్ణాటక మధ్య 21 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సరిహద్దు గ్రామాల వద్ద వెయ్యి మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు 1960లో భాష ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మరాఠీ మెజారిటీ ప్రాంతాన్ని కర్ణాటకకు తప్పుగా ఇచ్చారని మహారాష్ట్ర వాదిస్తోంది. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లింది మహారాష్ట్ర. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో తమకు చెందిన కొన్ని గ్రామాలు ఉన్నాయని కర్ణాటక ఇటీవల పేర్కొంది. దీంతో వివాదం మరింత ముదిరింది. మహారాష్ట్రకు చెందిన మంత్రులు చంద్రకాంత్ పాటిల్, శంభురాజ్ దేశాయ్‌లు బెళగావిలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. అయితే వారి పర్యటన శాంతిభద్రల సమస్య తలెత్తేలా చేస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై హెచ్చరించటంతో తమ పర్యటనను రద్దు చేసు కున్నారు. సరిహద్దు వివాదంపై ఈ ఇరువురు మంత్రులను కోఆర్డినేటర్లుగా నియమించింది మహారాష్ట్ర. వారం క్రితం సైతం బెళగావిలో ఓ కళాశాల ఉత్సావాల్లో సరిహద్దు వివాదం తెరపైకి వచ్చింది. ఓ విద్యార్థి కర్ణాటక జెండాను ప్రదర్శించడంతో మరాఠీ విద్యార్థులు అతడిపై దాడి చేశారు.

## అఫ్గానిస్థాన్‌లో బస్సుపై బాంబుపేలుడు
### ఏడుగురు చమురు కార్మికులు మృత్యువాత

**కాబూల్, డిసెంబరు 6:** ఉత్తర అఫ్గానిస్థాన్‌కు చమురు కార్మికులను తీసుకెళ్తున్న ఓ వాహనం వద్ద మంగళవారం సంభవించిన బాంబు పేలుడు కారణంగా ఏడుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారని పోలీసులు తెలిపారు. బల్క్ ప్రాంతానికి చెందిన ఓ బస్సు చమురు కార్మికులను హైరతన్‌కు తరలిస్తుండగా మంగళవారం ఉదయం 7 గంటలకు ఈ పేలుడు సంభవించిందని ఉత్తర బల్క్ ప్రాంతానికి చెందిన పోలీసు అధికార ప్రతినిధి మహమ్మద్ అసిఫ్ వజేరీ తెలిపారు. కాగా మరోచోట మజారే షరీఫ్ వద్ద జరిగిన మరో పేలుడులో ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారని ఆయన అన్నారు. బాంబు పేలుడుకు సంబంధించిన కారణాలు వెంటనే తెలియరాలేదని, ఈ పేలుడు ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, బాంబుపేలుడు ఘటనకు బాధ్యుడైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారని పోలీసు ప్రతినిధి వజేరీ తెలిపారు. హైరతన్ పట్టణంలోని అఫ్గానిస్థాన్ ప్రధాన రద్దీ ప్రాంతాల్లో బల్క్ ప్రాంతం ఒకటని, ఈ ప్రాంతం ఉజ్బెకిస్థాన్ సరిహద్దుల్లో ఉంటుంది. ఈ ప్రాంతం నుంచి మధ్య ఆసియాకు రైలు, రోడ్డు మార్గాలు అనుసంధానమై ఉన్నాయి.

# సామాజిక అసమానత్వం డిజిటల్‌లోనూ ఉంది: ఆక్స్‌ఫామ్ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** కులం, మతం,లింగం,ప్రాంతం కారణంగా దేశంలో నెలకొన్న అసమానతలు డిజిటల్ సాంకేతికత లభ్యతలోనూ ఆందోళనకరంగా కనిపిస్తున్నాయని ఆక్స్‌ఫామ్ ఇండియా తాజా నివేదికలో వెల్లడైంది. ఇండియా ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2022:డిజిటల్ డివైడ్ పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. దీని ప్రకారం... 2021లో దేశంలో ఫోన్లు ఉన్న పురుషులు 61 శాతం కాగా, మహిళలు 31 శాతం మాత్రమే. డిజిటల్ లభ్యతను పరిశీలించినపుడు మహిళలకన్నా పురుషులకు అధికంగా ఉంది. పట్టణవాసులు, ఉన్నత కులాలు, వర్గాలవారికి అధికంగా లభ్యమవుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ) 2018 జనవరి నుంచి 2021 డిసెంబర్ వరకు నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రాథమిక సమాచారాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. ముఖ్యంగా ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్, కంప్యూటర్, తదితర అంశాలపై సేకరించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుంది. దీంతోపాటు జాతీయ నమూనా సర్వే(ఎన్ఎస్ఎస్) వివరాలనూ ఈ నివేదిక కోసం తీసుకున్నారు. సామాజిక వర్గాల్లో చూస్తే..జనరల్ కేటగిరీలో 8 శాతం మందికి కంప్యూటర్, ల్యాప్‌టాప్ అందుబాటులో ఉంది. ఎస్‌టిల్లో ఒక్క శాతం, ఎస్‌సిల్లో రెండు శాతం మందికి అందుబాటులో ఉంది. వేతనజీవులైన శాశ్వత ఉద్యోగుల్లో 95 శాతంమంది వద్ద ఫోన్ ఉండగా, నిరుద్యోగులు, ఉద్యోగాన్వేషణలో ఉన్నవారిలో 50 శాతంమంది వద్దే ఫోన్ ఉంది. గ్రామీణ జనాభాలో కరోనాకు ముందు 3 శాతం మంది వద్దే కంప్యూటర్ ఉండగా, ఆ తర్వాత అది ఒక్క శాతానికి తగ్గింది. పట్టణాల్లో 8 శాతంమంది వద్ద కంప్యూటర్ ఉంది. మొబైల్ ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్న పురుషుల కన్నా మహిళలు 33 శాతం తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. జిఎస్ఎంఎ మొబైల్ జెండర్ గ్యాప్ నివేదిక 2021ని ఆక్స్‌ఫామ్ ఉటంకించింది.



# పిల్‌కక్షిదారునికి సుప్రీం రూ.లక్ష జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసి కోర్టు సమయం వృధాచేసారన్న అభియోగాలపై ఒక కక్షిదారునికి సుప్రీంకోర్టు లక్షరూపాయలు జరిమానా ఖర్చులుకింద చెల్లించాలని ఆదేశించింది. ఒక నాయకుడిని మతాధిపతిగాను, లేదా పరమాత్మగాను ప్రకటించాలని కక్షిదారుడు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. పిటిషనర్‌స్వయంగా కోర్టుకు హాజరయి శ్రీశ్రీ అనుకుల్ చంద్రను ఆధ్యాత్మిక గురువుగా పౌరులు ఆమోదించేవిధంగా మార్గదర్శకాలు జారీచేయాలని కోరారు. రాజ్యాంగంలోని 32వ అధికరణం కింద ఆయన కోర్టులో పిటిషన్‌వేసారు. ఈఅధికరణం వ్యక్తులు, పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు పొందుపరిచిందని తెలిసిందే. భారత్ ఒక లౌకికవాద దేశమని, భారత పౌరులు దేనినైనా విశ్వసించవచ్చని, వారిని ఒత్తిడిచేసి ఫలానా మత నాయకుడినే విశ్వసించాలని చెప్పకూడదని, ఆయన్ను పరమాత్మ అని అత్యున్నత ఆధ్యాత్మిక గురువు అని ఎలా చెప్పగరని, మీకు నమ్మకం ఉంటే మీరు విశ్వసించవచ్చని సుప్రీం చురకలువేసింది. అయితే ఇతరులను ఆయన్నే నమ్మాలని ఒత్తిడిచేయడం వీలుపడదని, ఇతరులను మీ భావాల్లో పాల్గొనాలనకూడదని జస్టిస్ ఎంఆర్‌షా పిటిషనర్‌కు చీవాట్లు పెట్టారు. పిటిషనర్ తన పిటిషన్‌ను చదివి వినిపించేందుకు సిద్ధం అవుతుండటంతో జస్టిస్ షా జోక్యంచేసుకుని కోర్టుఉన్నది ప్రసంగాలు వినేందుకు కాదని ఆగ్రహించారు. మేం మీపై ఖర్చులు విధిస్తున్నాం. ఇలా ంటిప్రజా ప్రయోజన వ్యాజ్యాలతో ఇతరులు కూడా ఇకపైవచ్చేందుకు సంకోచిస్తారని అందువల్ల పిటిషనర్ లక్ష రూపాయలు ఖర్చులకింద నాలుగువారాల్లోపు చెల్లించాలని బెంచ్ ఆదేశించింది.

పిటిషనం క్షమాపణలను కూడా పరిగణనలోనికి తీసుకోలేదు.



# చట్టాలపై అమెరికా సర్కారుకు 'మెటా' హెచ్చరిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా ఓ చట్టం విషయంలో అమెరికా ప్రభుత్వానికే హెచ్చరికలు జారి చేసింది. ఈ చట్టం అమల్లోకి వస్తే అక్కడి మీడియా సంస్థలు ఫేస్‌బుక్‌లో షేర్ చేసే కంటెంట్ ఫీజు విషయంలో బలంగా బేరమాడే అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో తాము వార్తా సంస్థలకు ట్రాఫిక్‌పెంచేందుకు సహకరిస్తున్నా మని మెటా చెబుతోంది. ఫేస్‌బుక్‌లో కంటెంట్ పోస్టు చేయడం వాటి ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంది. గతంలో ఇలాంటి చట్టాన్ని ఆస్ట్రేలియా కూడా ప్రవేశపెట్టింది. అప్పట్లో ఆస్ట్రేలియా మీడియా సంస్థల వార్తలను ఫేస్‌బుక్ కొన్నాళ్లు సస్పెండ్ చేసింది. తాజాగా ఇటువంటి చట్టాన్నే అమెరికాలో పరిశీలిస్తున్నారు. దీనిని జెసిపిఎ పేరిట మిన్నెసోటా సెనెటర్ యామీ క్లోబౌషర్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు అన్ని విభాగాల నుంచి మద్దతు లభించింది. సోషల్ మీడియా సంస్థలకు ఫీజు విషయంలో సమష్టిగా డిమాండ్ చేయడానికి ఈ చట్టం వార్తా సంస్థలకు అవకాశం కల్పిస్తుంది. సోషల్ మీడియా సంస్థలకు వచ్చే వాణిజ్య ప్రకటనల ఆదాయంలో వార్తా సంస్థలు భారీ వాటా కోరే అవకాశం ఉంది. ఇప్పటికే వార్తల నుంచి ఫేస్‌బుక్ భారీ ఎత్తున ఆదాయాన్ని పొందుతోందని మీడియా కంపెనీలు ఆరోపిస్తున్నాయి. కరోనా సమయంలో వార్తా సంస్థలు ఆదాయం లేక ఇబ్బంది పడుతుంటే మెటా మాత్రం భారీగా ఆర్జించింది. మరోవైపు మెటా వాదనలు దీనికి భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికే వార్తా సంస్థల వీక్షకుల సంఖ్యను తాము గణనీయంగా పెంచుతున్నట్లు చెబుతోంది. మెటా ప్రతినిధి ఆండీ స్టోన్ మాట్లాడుతూ జాతీయ భద్రతా చట్టంలో భాగంగా అసమగ్రంగా పరిశీలించిన జర్నలిజం బిల్లును కాంగ్రెస్ ఆమోదిస్తే గనుక మా వేదికపై నుంచి అమెరికాకు సంబంధించిన వార్తలను తొలగించే విషయాన్ని పరిశీలించాల్సి వస్తుంది అని హెచ్చరించింది. ఫేస్‌బుక్‌లో మొత్తం షేర్ చేసే వార్తల నుంచి లభించే ఆదాయం అతి స్వల్పమని మెటా వెల్లడించింది. తాజాగా అమెరికాలో పెద్ద టెక్ కంపెనీల ఆధిపత్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న చాలా చట్టాల్లో ఇది కూడా ఒకటి. అమెరికన్ ఎకనామిక్ లిబర్టీస్ ప్రాజెక్టు పరిశోధకుడు మాట్ స్టోలర్ స్పందిస్తూ మీడియా సంస్థలకు మెటా సజీవంగానే తినేస్తోందని వ్యాఖ్యానించారు.

ఏకచత్రాధిపత్యం ప్రజాస్వా మ్యాలకు ఎంత ప్రమాదకరమో అమెరికా కాంగ్రెస్‌ను బెదిరించేందుకు మెటా చేస్తున్న యత్నాలు తెలియజేస్తున్నాయి అని పేర్కొన్నారు.

## పుట్టబోయే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్‌పేర్లు
### ఉత్తర కొరియా ప్రజలకు అధ్యక్షుడు కిమ్ తాజా ఆదేశాలు

**ప్యోంగ్యాంగ్,(ఉత్తరకొరియా),డిసెంబరు 6:** నియంతపోకడలతో నిత్యం ప్రపంచదేశాల దృష్టిలో పడుతున్న ఉత్తరకొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తాజాగా ప్రజలు తమకు పుట్టబోయే పిల్లలకు కూడా గన్, బాంబ్, క్షిపణి వంటిపేర్లు పెట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఎలా జీవించాలి ఏం తినాలి అనేది కూడా ఇక్కడ కిమ్ ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. బాంబులు తుపాకులపై తనకు ఉన్న అతిప్రేమను దేశప్రజలపై రుద్దుతున్న కిమ్ తాజాగా తమకు పుట్టే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్ వంటి దేశభక్తికలిగిన పేర్లనుపెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఈ ఆదేశాలు పాటించకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదేసమయంలో ఇప్పటికేపెట్టిన పేర్లను కూడా మార్చాలని తల్లితండ్రులను అధికారులు ఒత్తిడిచేస్తున్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు దేశభక్తితో సైద్ధాంతికంగాపేర్లుపెట్టాలని స్పష్టంచేసారు. అంతకుముందు దక్షిణకొరియాలో ఉపయోగించినపేర్లను పోలి ఉండే ఎరీ అంటే లవ్డ్‌వన్, సుమి అంటే సూపర్‌బ్యూటీ వంటివి ఉత్తరకొరియాలో కూడా అనుమతించారు. తాజాగా పిల్లల పేర్లు మార్చకపోతే ప్రజలు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియమాన్ని పాటించడంలో వైఫల్యాన్ని సోషలిస్టు వ్యతిరేకంగాపరిగణించి జరిమానా విధించేందుకు కిమ్‌నిర్ణయించినట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. పోక్2 అంటే బాంబు, చుంగ్‌సిమ్ అంటే విధేయత, యూసాంగ్ అంటే ఉపగ్రహం వంటిపేర్లను పిల్లలకు పెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఉత్తర,దక్షిణకొరియాలమధ్య ఉద్రిక్తతలనేపథ్యంలో ఈ ఆదేశాలు జారీచేసారు. గత ఏడాది దివంగత ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఇల్ పదో వర్ధంతి సందర్భంగా 11 రోజులసంతాపదినాలుప్రకటించారు. ఇందులోభాగంగా నవ్వడం, షాపింగ్‌చేయడం, మద్యపానం నిషేధించినట్లు నివేదికలు వచ్చాయి. మద్యపానం, పుట్టినరోజులు జరుపుకోకూడదు. బహిరంగంగా నవ్వడం, ఏడవడం కూడా వీల్లేదు. ఎలాంటి వేడుకలు నిర్వహించకూడదని, వాటిలో పాల్గొనకూడదని ఆదేశాలుజారీ అయ్యాయి. చివరికి ఇంట్లో ఎవ్వరైనాచనిపోయినా కన్నీళ్లు రాకూడదని హుకుంజారీచేసారు. అంతేకాకుండా తాజాగా దక్షిణకొరియాకు చెందిన ఒక చలనచిత్రం చూసారని ఇద్దరు పిల్లల్ని తాజాగా ఉత్తర కొరియాలో కాల్చి చంపేయడం కింగ్ నియంతృత్వానికి పరాకాష్ట అని చెప్పుకోవచ్చు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 163, మృతి ఒక్కరు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,783

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 163 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,783 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,805 మంది కోలుకోగా 4345 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,633కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,999కి చేరగా,79,87,314 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,737కి చేరింది. అందులో 67,53,662 మంది కోలుకున్నారు. 71,504మంది మరణించారు.



# జాల్వార్ నుంచి భారత్‌జోడో యాత్ర పునఃప్రారంభం

**ఝూల్వార్, డిసెంబరు 6:** రాజస్థాన్‌లోప్రవేశించిన రాహుల్ గాంధీ భారత్‌జోడోయాత్ర ఝూల్వార్ సమీపంలోనిఖేల్‌సంకుల్‌నుంచి ప్రారంభం అయింది. రాజస్థాన్ మాజీ డిప్యూటీసిఎం సచిన్‌పైలట్ అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఈయాత్రలో రాహుల్‌గాంధీకి తోడుగా పాదయాత్రలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోప్రవేశించిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఏర్పాటుచేసిన స్వాగత వేదికపై రాహుల్‌తోపాటు గెహ్లోత్, సచిన్‌పైలట్‌లు కలిసి గిరిజన కళాకారులతో నృత్యంచేయడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. అనంతరం జాల్వార్‌లో గాంధీ మాట్లాడుతూ బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లను తూర్పారబట్టారు. కాంగ్రెస్ అనేది మహాత్మాస్థాపించిన పార్టీ అని అంతేకానీ సావర్కర్; నాథూరామ్ గాడ్సేలు స్థాపించిన పార్టీ కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ పార్టీ అని నొక్కిచెప్పారు. ఎలా కష్టపడిపనిచేయాలో మాకు పూర్తిగా తెలుసునని చెప్పారు. ఆదివారం ఉదయమే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర రాజస్థాన్‌కు చేరింది. ఈసందర్భంగానే గెహ్లాత్, పైలట్ వర్గీయులమధ్య పోస్టర్‌వార్ పతాకస్థాయికి నడిచింది. ముఖ్యమంత్రి వర్గీయులు పైలట్ వర్గీయులు ఏర్పాటుచేసిన పోస్టర్లస్థానంలో తమవి ఏర్పాటుచేసేందుకు ఉపక్రమించడంతో ఘర్షణ మొదలయింది. ఇప్పటికే పాదయాత్రను రాజస్థాన్‌లో విజయవంతంచేసేందుకు ఎఐసిసి నేత కెసివేణుగోపాల్ పార్టీశ్రేణులతోసమావేశం నిర్వహించారు. ఆయనపర్యటన జరిగిన వెనువెంటనే ఈ ఘర్షణ నమోదుకావడం గమనార్హం. గెహ్లోత్; పైలట్‌లు చేయిచేయి కలిపి పార్టీశ్రేణుల్లో తమమధ్య సమైక్యత ఉందన్న సంకేతాలు పంపించినా ఆదివారం నాటి పోస్టర్‌వార్ వారిమధ్యఅంతరాలు అలాగే కొనసాగుతున్నాయని తేలింది. ఈనెల3వ తేదీనే పైలట్ ఒక విడియోను విడుదలచేస్తూ పార్టీశ్రేణులు ప్రజలు విరివిగా రాహుల్ భారత్‌జోడోయాత్రలోపాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తల్లి గర్భాన్ని సాగు భూమిగా చూడలేం
## బద్రుద్దీన్ అజ్మల్‌పై అసోం సిఎం ఆగ్రహం

**డిస్పూర్, డిసెంబరు 6:** హిందూ పురుషులు అక్రమ సంబంధాలు పెట్టుకుని, 40 యేళ్ల దాటిన తర్వాత పెళ్లి చేసుకుంటారని, అందుకే హిందూ జనాభా పెరగడం లేదని అస్సోం ఎంపీ ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ వ్యాఖ్యానించిన విషయం విదితమే. ముస్లిం పురుషులు 21 యేళ్ల దాటగానే పెళ్లి చేసుకుంటారని, హిందువులు కూడా ఇదే అనుసరించాలని హితవు పలికారు. సారవంతమైన భూమిలో విత్తనాలను నాటితే మంచి ఫలితాలను ఆశించవచ్చని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి గర్భాన్ని వ్యవసాయ క్షేత్రంగా చూడలేమని హిమంత అన్నారు. ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పడం మహిళలను అవమానించడమేనని చెప్పారు. ఓ బహిరంగసభలో హిమంత మాట్లాడుతూ, ముస్లింల ఓట్లు తనకు అవసరం లేదని, కానీ అజ్మల్ చెపుతున్న మాట వినొద్దని మీకు సూచిస్తున్నానని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనొద్దని హితవు పలికారు. అప్పుడే మీ పిల్లలను మంచి క్రీడాకారులుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా ఉన్నతమైన వ్యక్తులుగా పెంచవచ్చని చెప్పారు. మహిళలు పిల్లలను కనే కర్మాగారాలు అని నమ్మించడానికి అజ్మల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. హిందూ మహిళలు ఎంత మంది పిల్లలను కనాలి అని చెప్పే హక్కు అజ్మల్‌కు లేదని అన్నారు. పిల్లలను పెంచేందుకు అజ్మల్ డబ్బు చెల్లించేందుకు సిద్ధంగా ఉంటే తాను కూడా 10 మంది పిల్లలను కంటానని చెప్పారు.



## ఆశిష్‌మిశ్రా సహా 13 మందిపై అభియోగాల విచారణ
### 16వ తేదీ విచారిస్తామని లఖింపూర్ కోర్టు వెల్లడి

**లఃంపూర్, డిసెంబరు 6:** రాష్ట్రంలోని లఃంపూర్‌ఖేరిలో రైతులపైకి తన కాన్వాయిని పోనివ్వడంద్వారా రైతులు ఇతరుల మరణాలకు కారకుడుగా అభియోగాలు నమోదుచేసిన కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్‌మిశ్రా మరో 13 మందిపై కోర్టు విచారణకు సమ్మతించడంతోపాటు వారిపై అభియోగాలను కూడా నమోదుచేసింది. గత ఏడాది 2021 అక్టోబరులో లఃంపూర్‌ఖేరిలోని టికునియాలో జరిగిన సంఘటనలో నలుగురు రైతులు చనిపోయారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌మిశ్రా కుమారుడు ఆశిష్‌మిశ్రా ఈసంఘటనలో ప్రధాన నిందితుడుగా తేల్చారు. జిల్లా ప్రభుత్వ కౌన్సెల్ అరవింద్‌త్రిపాఠి మాట్లాడుతూ కోర్టు అదనపు జిల్లాజడ్జి సునీల్‌కుమార్‌వర్మ ఈనెల 16వ తేదీ విచారణకు నిర్ణయించినట్లు తెలిపారు. హత్య, హత్యాయత్నం, దాడులు, ఆయుధ చట్టం ఇతరత్రా కేసులు వీరిపై నమోదయ్యాయి. మిశ్రాతోపాటుమ రో 13 మందిపై కేసులు నమోదు చేసారు. నలు గురు రైతులు, ఒక జర్నలిస్టు ఈ సంఘటనలో చని పోయారు. మంత్రి కాన్వాయ్‌ని వేగంగా పోనీయడమే ఇందుకు కారణం అయింది. అశిష్ మిశ్రా, నందన్‌సింగ్ బిస్త్ మరికొందరిని ఎంవి చట్టం, ఐపిసి, ఆయుధ చట్టాలకింద కేసులునమోదుచేసారు. ఖత్రి జిల్లాకోర్టు ఈనెల ఐదవ తేదీ మిశ్రా దాఖలుచేసిన డిశ్చార్జి పిటిషన్‌ను కొట్టివేసింది. సుప్రీం కోర్టు బెంచ్ జస్టిస్ బిఆర్‌గవాయి, బివి నాగరత్న గతనెల11వతేదీ దాఖలయిన విచారణచేపట్టి బెయిల్ దరఖాస్తుపై విచారణను ఉపసంహరించుకున్నారు.



## బీసీలకు అండదండగా జగన్ ప్రభుత్వం: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, డిసెంబర్6, ప్రభాత వార్త ప్రతినిధి:** దేశంలో బీసీ కులాల జనగణన డిమాండ్‌కు, పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలు, అత్యున్నత న్యాయవ్యవస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించటాన్ని వైకాపా పూర్తి మద్దతు తెలుపుతుందని ఎంపి, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.. ఈమేరకు మంగళవారం పలు అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో తానుతొలిసారిగా లేవనెత్తే అంశం ఇదేనన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధిని ప్రోత్స హించటమే భారతదేశం వంటి సంక్షేమ రాజ్యాల ముఖ్య కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన కులాలే వెన్నెముక అన్న నినాదంతో బుధవారం విజయవాడలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న జయహో బిసి మహాసభకు సంబంధించిన ఏర్పా ట్లను పార్టీకి చెందిన ముఖ్య నేతలతో కలిసి మంగళవారం సాయంత్రం విజయసాయిరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుకు సంబం ధించిన పలు సూచనలు, సలహాలు అందించారు.

చంద్రబాబు ప్రధాని వెనుక పరిగెత్తుకుంటూ వెళితే సంస్కారం కొద్దీ ఆయన పలకరిం చారని, బాబు చేసిన హేళన, తిట్టిన తిట్లు మర్చిపోయేంత మతిమరుపు ఆయనకు లేదని అన్నారు. నిమిషం ఎదురుగా నిల్చుంటే ఎల్లో మీడియా ఎన్నోకట్టు కథలు అల్లుతోందని అన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన

### నాలుగు రోజులు జిల్లాలోనే మకాం - రోజుకు రెండు నియోజకవర్గాల్లో పర్యటన - పార్టీ బలోపేతానికి చర్యలు

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** వైసీపీ సీనియర్‌నేత, రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లాలో నాలుగు రోజులపాటు తిష్టవేయనున్నారు. నియోజకవర్గాల్లో తిరిగి పార్టీ బలోపేతంపై ఆరా తీయనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున పర్యటించనున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర క్యాబినెట్‌లోనే కీలకం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటారు. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 9వ తేదిన కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో, 10వ తేదిన గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లో, 11వ తేదిన తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోనూ, 12వ తేదిన రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు నియోజకవర్గ పరిశీలకులతో కలిసి నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. పార్టీలో చిన్న సమస్యను కూడా వదలకుండా ఫోకస్‌పెట్టేందుకు మంత్రి సన్నద్ధమవుతున్నారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని రాజకీయంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టిడిపి, వైసీపీ అభ్యర్థుల ఎంపికకు సన్నద్ధం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ముందుగానే రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నట్లు ప్రచారం కూడా సాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇటు టీడీపీ, అటు వైసీపీ వివిధ సర్వే నివేదికలను ముందు పెట్టుకుని అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా రీజనల్ కోఆర్డినేటర్ హోదాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ బలోపేతం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటిస్తున్నప్పటికీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ఎంపికకు ఓ నివేదికను సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చే అవకాశం లేకపోలేదు. పార్టీ బలోపేతం కోసమే పర్యటిస్తున్నానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెబుతున్నప్పటికీ నియోజకవర్గాల్లో ప్రస్తుతం పార్టీ పరిస్థితి, ఎమ్మెల్యేల పనితీరుపై ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైసీపీని ప్రజలకు మరింత దగ్గర చేశాయని, రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి మంచి ఆధరణ లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకే కృషి చేస్తున్నామని, ఇందులోభాగంగా రీజనల్ కోఆర్డినేటర్‌గా అనంతపురం జిల్లాపై ముందుగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు రోజులపాటు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు, ప్రతి నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసి వచ్చే ఎన్నికల్లో మరింత భారీ మెజార్టీతో విజయవం సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు.

నియోజకవర్గాల్లో పార్టీ పరంగా ఎటువంటి సమస్యలు మా దృష్టికి వచ్చినా, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశాలకు హాజరై పార్టీ బలోపేతానికి మరింత శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వెల్లడించారు.

## జగ్గయ్యపేట మున్సిపాల్టీలో 40 వసంతాల వేడుక

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీగా అవతరించిన నాలుగు దశాబ్ధాలు అయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైసిపి కౌన్సిలర్లు వేడుక జరిపారు. చైర్మన్ ఛాంబర్‌లో కేక్‌కట్‌చేసిన రాఘవేంద్ర అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పంచాయితీగా గుర్తింపు పొందక ముందే జగ్గయ్యపేట పంచాయితీగా ఈస్టిండియా కంపెనీ గుర్తించిందని, జగ్గయ్యపేటకు రెండు వేల ఏండ్లకు పైబడిన చరిత్ర, సాహితీ-సాంస్కృతిక వైభవం, స్వాతంత్రోద్యమ పోరాట పటిమ, మానవీయతతో కూడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. జగ్గయ్యపేటను మోడల్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దే క్రమంలో స్థానిక ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తొడ్పాటుతో విశేషమైన పరిశ్రమ జరుగుతుందన్నారు. త్వరలోనే రాష్ట్రం యావత్తు జగ్గయ్యపేట కీర్తిని గమనించి దృష్టిసారించే పరిస్థితులు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు. తాము మున్సిపల్ పరిపాలన పగ్గాలు చేపట్టి ఒక సంవత్సర కాలం గడిచిందని, ఈకాలంలో దాదాపు రూ.13 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు ఖర్చుచేశామని, ఇందుకు ప్రభుత్వవిప్ ఉదయభానే కారకులని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆధునాతన డ్రైనేజీ వ్యవస్థ, పటిష్టమైన రోడ్లు, సుందరీకరణ, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటం, డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ, ఊరచెర్వు ఆధునీకరణ పనులను విజయవంతంగా నిర్వహించటం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావుతోపాటు పలువురు వైఎస్‌ఆర్‌సిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహోన్నత వ్యక్తి

### - రైల్వేలో ఘనంగా మహనీయుని వర్ధంతి

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** దేశ ప్రజలు పరస్పర గౌరవంతో, స్వేచ్ఛ, స్వాతంత్రాలతో పరోపకారం పరిడవిల్లేలా కలిసి మెలిసి జీవనం సాగించాలని, వసుదైక కుటుంబ దృక్పథాన్ని తన రాజా ్యంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. డా.అంబేద్కర్ 66వ వర్దంతి వేడుకలను రైల్వే శాఖ గౌరవప్రదంగా మహా పరినిర్వాన్ దివస్ పేరిట ఘనంగా నిర్వహించింది. స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్‌ఎం మురళీ కృష్ణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, గతీ-శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ మొహ్మద్ అదీబుర్ రహిమాన్, అలాగే స్థానిక అంబేద్కర్ పార్కులో జరిగిన వర్దంతి కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ గంగాచార్యులు, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు కుందా ప్రదీప్ బాబు, ప్రశాంత్ కుమార్, మల్లికార్జున, మురళీకృష్ణ, నవీన్‌కుమార్, చక్రధరన్, వెంకటేష్‌నాయక్, రైల్వేకార్మిక సంఘాలు ప్రతినిధులు ప్రభాకర్, విజయకుమార్, మస్తాన్ వలి, మల్లికార్జున, సాయిబాబా, మురళీ కృష్ణ, కిశోర్‌కుమార్, డివిజనల్ కేంద్రంలోని ఆయా కార్మిక సంఘాల బ్రాంచిల ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బ్లేడుతో దాడి ఘటనలో చికిత్స పొందుతూ వైద్యవిద్యార్థిని మృతి

పెదకాకాని. డిసెంబర్6, ప్రభాతవార్త:పెదకాకాని మండల పరిధిలోని తక్కెళ్ళపాడుగ్రామంలో ఎంబిబిఎస్ విద్యార్థిని తపస్విపై సర్జికల్ బ్లేడుతో జా ్ఞనేశ్వర్ అనే వ్యక్తిదాడికి పాల్పడ్డాడు. ఈఘటనలో విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. యువతి కేకలు విని స్థానికులు ఆమెను గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవా రం తపస్వి మృతిచెందింది. అనంతరం పంచనామ నిర్వహించి. తంపస్వి మృతిదేహాన్ని వారి కుంటుబం సభ్యులకు అందించారు.

## ప్రతిభావంతమైన విద్యార్థి పురస్కారం అందుకున్న సాయికిరణ్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన విద్యార్థి మేడిశెట్టి సాయికిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభావంతమైన విద్యార్థి పురస్కారాన్ని పొందటం గొప్ప విషయమని, పేదరికం చదువుకు, ప్రతిభకు అడ్డుకాదని నిరూపించాడని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. తల్లి కళావతి కుట్టు వృత్తితో కుమారుడిని చదివించగా విజ్ఞాన్ విద్యాలయంలో పదవ తరగతి, జెఆర్‌సిలో ఇంటర్‌మీడియట్, విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో బిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయికిరణ్ ఎన్‌సిసిలో బి, సి సర్టిఫికెట్లు పొందటంతోపాటు ప్రభావంతమైన విద్యార్థి పురస్కారానికి-2022 ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి పలు దశల్లో రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ ద్వారా ప్రథమస్థానం పొంది జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో మదనపల్లెలో సర్టిఫికెట్‌తోపాటు లక్ష రూపాయల నగదును సిఎం జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా స్వీకరించాడు. మంగళవారం సాయికిరణ్ ప్రభుత్వవిప్ ఉదయభానును కలుసుకోగా ఆయన అభినందించి సత్కరించారు.

## వెంగళరావునగర్ మున్సిపల్ పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి

**గుంటూరు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక వెంగళరావు నగర్ మున్సిపల్ స్కూల్లో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్ధంతి వేడుకలు విద్యార్థుల నడుమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక కార్పొరేటర్ ధూపాటి వంశీబాబు విచ్చేసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు.



పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చందు పవన్‌కుమార్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.రమేష్,టీచర్స్,విద్యార్థులు పాల్గొని డాక్టర బి.ఆర్.అంబేడ్కర్ కి ఘన నివాళులర్పించారు.

## డాక్టర్ అంబేద్కర్‌కు ఘననివాళి

**పెదనందిపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ వర్ధంతి పెదనందిపాడు పాతబస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేస్తామని బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు గేరా అత్తయ్య తెలిపారు.కాకుమాను ఏపిఎం సోమశేఖర్ ప్రసంగించారు..అనంతరం ఆటో నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గేరా గణేష్,కట్ట విజయవర్మ,కట్ట రమేష్,మాల మహానాడు అధ్యక్షులు యశోధరావు,సుబ్బారావు,ఆటో రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జెండర్ క్యాంపెయిన్

**పెదనందిపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** వైఎస్సార్ క్రాంతిపథంలో భాగంగా మండల పరిధిలోని జిజిపాలెం హైస్కూల్లో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థిని విద్యార్థులతో జెండర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలు అను విషయం గురించి నిర్వచనం జెండర్‌పై ప్రభావం కారణాలు సంబంధిత చట్టాలు మరియు నియమాలు పిల్లల కోసం వివిధ ప్రభుత్వ పథకాలు నిర్వహణ చర్యలు విధానం గురించి ఉపాధ్యాయులందరూ ఒక్కొక్కరిగా వివరించారు.



స్వయం సహాయక సంఘం మెంబర్స్ మరియు సమైక్యాల పాత్ర బాధ్యతలు గురించి ఏపిఎం సుబ్బారావు వివరించారు. హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ సంఘం సోషల్ యాక్ ్స కమిటీ వివోఏ సుబ్బారావు కలసి జెండర్ ప్రతిజ్ఞ చేశారు.

## 'అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేస్తాం'

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని మేడ్ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మేడ్ రాష్ట్ర నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆశయసాధనకు కృషిచేస్తామని ప్రతిన బూనారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అద్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ అనేక సంస్కృతులు, మతాలు,



కులాలకు నిలయమైన ఈ దేశం ఏకతాటిపై నిలబడటానికి కారణం అయన రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్ సుందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నూరి శామ్యూల్ జోబ్,డాక్టర్ చిలకా వెంకటేశ్వరరావు,పాస్టర్ కొమ్ము లాజరు,వింజమూరి లూకా,కుక్కమూడి కిషోర్,పేరుపోగు కమలయ్య,వేమవరపు పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**రాజుపాలెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వాలీబాల్ జూనియర్ నందు మేఘన, మెహరున్నిసా, శృతి, జాస్మిన్, నతాషా, సీనియర్ కబడ్డీ నందు షబ్బీర్, పెర్సీస్ జూనియర్ కబడ్డీ నందు ధనుష్, సీనియర్ ఖోఖో నందు షరీఫ్, దొలికా దేవి, జూనియర్ ఖోఖో నందు రజిని, సీనియర్ త్రోబాల్ నందు కావ్య, లాంగ్ జంప్ నందు గాయత్రి, భాను, షాట్ పుట్ నందు గాయత్రి 1500 మీ.రన్నింగ్ నందు ప్రభుకుమార్, సీనియర్ వాలీబాల్ నందు హేమలత, జ్ఞానప్రియ, గౌతమి, జూనియర్ బాలీబాల్ నందు భానుప్రసాద్, షటిల్ బాడ్మింటన నందు యశ్వంత్, పెర్సీస్, దొలికదేవి, యోగానందు, అర్షియా, మీనక్షి, యజ్ఞశ్రీ, జశ్వంత్, శివ సత్యనారాయణలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశానికే సాధ్యం

**బెల్లంకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సుస్థిరసానం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని న్యూ చిట్యాల గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో టెలిఫోన్ ద్వారా శ్రీధర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో రాయలసీమ, కోస్తా జిల్లాల్లోనే కాకుండా విశాఖపట్నం ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా పని చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఒక కన్నుగా, సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలించిన వ్యక్తి



చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల ఆకాంక్షలను తీర్చాలని అందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృతనిశ్చయ్యంతో పని చేయాలని కరారు. అనంతరం గ్రామంలో గోడ ప్రతులను అంటించి ప్యాకెట్ క్యాలెండర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మినారాణ, హనుమాన్ నాయక్, నాగమణి, మొగలి చీర నరసింహారావు, గడిబోయిన బంగారు, కొండయ్య, హరీష్‌నాయక్, మొగలి హనుమంతరావు, కుంభ వీరయ్య, మురికిపూడి గోపి, మాజీ సర్పంచ్ బుజ్జిబాయి, శశిధర్ నాయక్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఆదుకోవడం మనందరి బాధ్యత

### : జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి

**అచ్చంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సీతాకాలంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని జెడ్పీటీసీ తుమ్మ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందతర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్సీ మండల కన్వీనర్ సందెపోగు అశోక్ అధ్యక్షతన అచ్చంపేట వీరభద్రకాలనీ, చామ్రు గ్రామాల్లో పెద్దలు, వికలాంగులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాలకు, నిరాశ్రయులైన వారికి సామాజిక సేవా కార్యక్రమాలు చేయటం చాలా ఉపయోగకరమైన పరిణామమని, డిబిఆర్సీ సామాజిక మార్పు కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అభివర్ణించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ దళిత బహుజన కులాలను, పేదవారిని గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేయడం మంచి పరిణామమని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి భారత రాజ్యాంగం కల్పించిన ఫలాలను అందే విధంగా డిబిఆర్సీ పని చేస్తుందని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గి పేతురు, పాస్టర్ చిలక రవి, కంభంపాటి కిరణ్, సందెపోగు ఏసు, మంచాల బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

## 'అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన'

**తుళ్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శృంగారపాటి సందీప్ అన్నారు. మంగళవారం అంబేద్కర వర్ధంతి సందర్భంగా తుళ్లూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగా నిర్మాత అంబేద్కర్ కృషి కారణంగానే భారత్ పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. రాజ్యాంగ



స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకూ మంత్రి వర్గంలో స్థానం కల్పించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లాక్కొని రాజ్యాంగానికి తూట్లు పొడిచిందని అన్నారు. అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించడం వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. తాడికొండ మార్కెట్ యార్డు డైరెక్టర్ దాసరి రంగారావు, తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలపర్తి రామారావు, భోగినేని అప్పారావు, నాయుడు నాగేశ్వరరావు, గాదె నాగేశ్వరరావు, ఆరేపల్లి జోజి, తోకల నాగేశ్వరరావు, కంతేటి చినవెంకటేశ్వర్లు, నేలపాటి నాగేంద్రం, మేకల రవి, జానీ భాషా తదితరులు పాల్గొన్నారు.

## 'బాల గేయాలు'పై విద్యార్థులకు పోటీలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** బాల గేయాలు బాల సాహిత్యంలోనే అత్యున్నత శిఖరాలు అని ఉపాధ్యాయులు కరణం ఠాగూర్ రాజా అని కొనియాడారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై మంగళవారం సాయంత్రం "బాల




గేయాలు"పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం మాట్లాడుతూ ఆబాల గోపాలానికి మధుర మకరందాలు, ఆనంద శిఖరాలు, కాలాదూషంలేని కాంతి పుంజాలు గేయాలని గేయమంటే దాన యోగ్యమైందని, గీతానికి - గేయాలకి మధ్య కొద్ది తేడా ఉందన్నారు. బాలగేయాలు పోటీలకు సెంట్రల్ స్కూల్, శ్రీవేంకటేశ్వర బాలకుటీర్, జెడ్పి స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, కెఎల్‌పి పబ్లిక్ స్కూల ్స నుంచి విద్యారు ్థలు పాల్గొన్నారు. కార్య క్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు 'జననేన' నేతల ఘననివాళి

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పక్షపాతి డాక్టర్ అంబేడ్కర్ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జనసేన జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు బోనబోయిన మాట్లాడుతూ రిజర్వేషన్ ఆధారంగా అట్టడుగు వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని భావించి వారికి రిజర్వేషన్లు అమలుచేశారు కానీ ప్రస్తుత రాజకీయ పార్టీలు గానీ అధికార పార్టీలు ఈ రిజర్వేషన్‌కు తూట్లు పొడుస్తూ ఎస్సీలు మీదే ఎస్సీలు చేత ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించే విధంగా తయారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర నాయకులు, కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మీ దుర్గా, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అంబేద్కర్ ఆశయసాధనలో భాగస్వాములు కావాలి'

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయసాధనలో భాగస్వాములు కావాలని పలువురు అధికారులు సూచించారు. మంగళవారం అంబేడ్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వర్సిటీలో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన బాబా సాహెబ్ అంబేడ్కర్ ఎతో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ వర్సిటీలో ఉన్న అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో పలు



సామాజిక అంశాలపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గంగాధర్‌రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలారాణి, సిడిసి డీన్ మధుబాబు, సిడిఈ డైరెక్టర్ నాగరాజు, ఓఎస్‌డి సునీత, సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ శాంతిశ్రీ, యూజిసి కో-ఆర్డినేటర్ రత్నాకర్, గాంధీయన్ స్టడీస్ డైరెక్టర్ సోమశేఖర్, పీజి కో-ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్, ఫూలే అధ్యాయన కేంద్రం డైరెక్టర్ త్రిమూర్తిరావు, అధ్యాపకులు ధనలక్ష్మీ, వికాస అధ్యక్ష కార్యదర్శులు టి.అనిల్‌కుమార్, కె.శ్రీనివాసరావు, సీఈ బి.నర్సారెడ్డి, ఏసీఈ రెడ్డి ప్రకాష్‌రావు, అంబేడ్కర్ చైర్ సిబ్బంది డాక్టర్ శ్రీనివాసరావు, అబ్రహాం, పరిశోధకులు పి.రాజ్‌కుమార్, కోటి యాదవ్, శాస్త్రి పాల్గొన్నారు.

## యానాది కాలనీలో అంబేద్కర్ వర్ధంతి

**గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

బహుజన మహాసభ ఆధ్వర్యంలో గుంటూరు కాకుమానుతోట 5వలైన్ యానాదికాలనీ స్కూల్ వద్ద బాబా సాహెబ్ అంబేడ్కర్ 66వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి.ఆర్.భగత్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విశ్రాంత డిఐజి ఎస్ బాలస్వామి పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో ఎన్నో అసమానతలు, ఎన్నో కులాలు, ఎన్నో భాషలు, విభిన్న సంస్కృతులు కలిగిన ఈ దేశానికి భిన్నత ్వంలో ఏకత్వం కలగిన రాజ్యాంగం అందించిన గొప్పమేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ వేటగిరి శ్రీనివాసరావు, ఎస్సీ ఉద్యోగ సంఘ నాయకులు నాగెండ్ల మరియన్న, నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర జేఏసి నాయకులు తాడికొండ నరసింహారావు, ప్రముఖ న్యాయవాది రాయపూడి మాణిక్యరావు, ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా ప్రభుదాసు, దళిత నాయకులు తిప్పబత్తుని గోవిందు, అంబేడ్కర్ ఫూలే జాషువా పెరియార్ సాహిత్య వేదిక అధ్యక్షులు భక్తుల విల్సన్, ప్రముఖ న్యాయవాది పలుకూరి ప్రసాదరావు, రజక జనసేవ సంఘం జిల్లా కార్యదర్శి వట్టికూటి సాంబయ్య, మహిళా నాయకురాలు విజయలక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొని ప్రసంగించారు. లాడ్జి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

## 'అంబేద్కర్ తాత్విక,సామాజిక మార్గంలో పయనిద్దాం'

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఈ యుగం అంబేడ్కర్ దని, ఆయన నిర్మించిన తాత్విక, సామాజిక మార్గంలో నడుద్దామని అవగాహన సంస్థ సభ్యులు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం ప్రతిన బూనారు. అవగాహన సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది సీనియర్ ఇంజనీర్, విశ్లేషకులు ఎస్.సదాశివమ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, దేశం గరి ్వంచదగ్గ ఆర్థికవేత్త, అంబేడ్కర్ జీవితచరిత్ర నేటి సమాజానికి అత్యావశ్యమన్నారు. విశ్రాంత అధికారి పి.మొగిలి ,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్, విద్యావేత్త చంద్రయ్య, సింగరయ్య, మురళీకృష్ణ, తదితరులు ప్రసంగించారు.

## 'దేశవ్యాప్తంగా ఒకే సమగ్ర సైబర్ భద్రతా విధానం అమలుచేయాలి'

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలోని అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థ ఎయిమ్స్‌లోని సర్వర్లపై జరిగిన సైబర్ దాడి మనదేశ సైబర్ భద్రతా మార్గదర్శకాలను సమగ్రంగా పున:సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేసిందని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు..భారీమొత్తాన్ని డిమాండ్ చేస్తూ కొంతమంది అగంతకులు జరిపిన రాన్సమ్ వేర్ దాడి తో కుప్పకూలిన సర్వర్లు 12రోజులైన ఇప్పటికీ బాగుకాలేదని, విఐపీలు సహాలక్షలాది రోగుల వైద్య రికార్డుల సమాచారం గాలికిపోయిన ఎయిమ్స్ ఘటన దేశంలోని అతిపెద్ద సైబర్‌దాడి అని పేర్కొన్నారు.

## బాబ్రీ మసీదు కూల్చివేతకు నిరసనగా ఎంఐఎం కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటనకు నిరసనగా ఎంఐఎం నాయకులు మౌలాలి, మస్తాన్‌వలి, కరిముల్లా ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1992 డిసెంబర్ 6న కొందరు బాబ్రీ మసీదును కూల్చివేశారని తెలిపారు. ఈ సంఘటన 30 సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. అయితే దీనిలో నిందితులకు ఎటువంటి శిక్ష పడలేదన్నారు. బాబ్రీ మసీదును ఎవరు కూల్చారో ప్రపంచం మొత్తానికి తెలుసన్నారు. న్యాయ వ్యవస్థకు మాత్రం తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 6న బ్లాక్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఎంఐఎం నాయకులు కరిముల్లా, మౌలాలి, మస్తాన్‌వలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హర్షద్, బుజ్జి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు అండగా డాక్టర్ కోడెల అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** నిరుపేదలకు అండగా ఉండేందుకే డాక్టర్ కోడెల అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ద్వారా పట్టణంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్ప సిద్ధి కోసం నిరుపేదలకు పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతోనే భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. తమ అభిమాన నేత కోడెల శివప్రసాదరావు పేరుతో ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేస్తున్న కోడెల తనయుడు కోడెల శివరామ్‌ను ఈ సందర్భంగా ప్రజలు అభినందించారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

**సత్తెనపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డుకు చెందిన పేద విద్యార్థి సముద్రాల వరుణ్‌సాయికి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో రూ.20 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. నరసరావుపేటలోని ఇంజనీరింగ్ కళాశాలలో వరుణ్ బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే పేదరికంలో ఉండటంతో బస్సు ఫీజు కోసం యువజన సంఘం నాయకులను సంప్రదించగా రూ.20 వేలను ఏర్పాటు చేసి రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా మంగళవారం వరుణ్‌సాయికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మితులసి సాంబశివరావు, వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ దేవతి సుబ్బారావు, దేవిశెట్టి రవికుమార్ పాల్గొన్నారు.



## బిసిలపై వైకాపా దాడులు ఆపాలి

**రాజుపాలెం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిసిలపై దాడులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ జయహో బిసి అని పేరు పెట్టి జగన్ ప్రభుత్వం బిసిలను మోసం చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వ సలహాదారుల్లో కనీసం ఒక్కరైనా బిసి నాయకులు ఉన్నారా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులుగా బిసిలకు అవకాశం కల్పించారన్నారు. కుంగనూరులో బిసి నాయకుడు రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై దాడి చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రొద్దుటూరులో బిసి నాయకులు, న్యాయవాదిని దారుణంగా హత్య చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సమావేశంలో పల్లపాటి పెద్దిరాజు, చెన్నుబోయిన రాఘవ, మారెళ్ళ మల్లేశ్వరరావు, తౌరటి వెంకట్రావు, సర్వేపల్లి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాటల గారడితోనే పాలన జరుగుతుంది : అర్తిమళ్ళ

**పెదకూరపాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

నేడు సంక్షేమం, అభివృద్ధి పేర్లు తప్ప ఎక్కడా కనిపించడం లేదని మాటల గారడితోనే రాష్ట్రం నడుస్తుందని పేద ప్రజలకు నిత్యావసర ధరల పెంపుతో నడ్డి విరిచి కూలీ సంపాదన మొత్తం పెరిగిన రేట్లకే వెళ్తున్నాయని, ఇదేం కర్మ రా మన రాష్ట్రానికి అని మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మండల పరిధిలోని చిన్నమక్కెన, రామాపురం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, ముంతాజ్ అజుముల్లా, రాష్ట్ర బిసి నాయకులు మోదుగుల చంద్రశేఖర్, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, నియోజకవర్గ యువ నాయకులు నెల్లూరి మల్లికార్జునరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, గ్రామ నాయకులు కొరిటాల మస్తాన్‌రావు, మాజీ సర్పంచ్‌లు సుంకర వెంకటేశ్వర్లు, మాగులూరి కృష్ణారావు, యూనిట్ ఇన్‌ఛార్జి గుండపనేని బాషా, మాదిరాజు సీతా, ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం కోటేశ్వరరావు, మొదిన్ బచ్చా, నాగుల్ మీరా, యువ నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా లాగిన్‌లను నిలిపివేయాలి

### వీఆర్వోలను ఆదేశించిన తహసీల్దార్

**కారంపూడి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా లాగిన్‌ను వెంటనే నిలిపివేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ వీఆర్వోలను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఒప్పిచర్లలో కౌలు రైతు పథకంలో జరిగిన అవినీతిపై ఆయన స్పందించారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. గ్రామంలో కౌలు రైతు పథకం కింద 32 కార్డులు మంజూరు చేయగా 58 కార్డులు అందించామని, రెండు కార్డులు ఓసీలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి రూ. 11500 బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, రూ. 6.55 లక్షల మాత్రమే అయ్యాయని, ఈ విషయంపై సోషల్ మీడియాల్లో కథనాలు సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ అధికారులను నియమించారన్నారు. విచారణ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు.

**ఓటరు నమోదు కార్యక్రమం**

మండంలోని గ్రామాల్లో ఓటరు ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో బీఎల్‌వోలు సర్వే చేస్తున్నారని, ఈనెల 8వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికి 150 మందిని ఓటర్లుగా నమోదు చేశామన్నారు. చేర్పుల కోసం ఫారం-6, సవరణలకు ఫారం-8, చనిపోయిన వారిని తొలగించేందుకు ఫారం-7, పోలింగ్ కేంద్రం మార్పులు కోసం ఫారం-8,7 దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారాలు బీఎల్‌వోల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు.

**త్వరలో భూరీసర్వే ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భూరీసర్వే కార్యక్రమం ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తొలుత వీరలక్ష్మీపురం, చిన కొదమగుండ్ల గ్రామాల్లో భూముల రీసర్వే చేయించి రైతులకు భూహక్కు పత్రాలు అందించనున్నట్లు చెప్పారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**గురజాల, డిసెంబరు 6 ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, నేతలను ప్రజలే ఎన్నుకునేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం

### టీడీపీ మండల అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్

**విజయపురిసౌత్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దెదింపి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం అని టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. మంగళవారం మాచర్ల మండలం అచ్చమ్మకుంటలో జరిగిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో టీడీపీని గెలిపించి చంద్రబాబుకు ముఖ్యమంత్రిగా పట్టంగడదామన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటితే ఈ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుందన్నారు. సంక్షేమ పథకాలను అనర్హులకు కట్టబెట్టి అర్హులను మోసం చేస్తున్నారు. రాష్ట్రంలో అవినీతి ఎక్కువైందన్నారు. వైసీపీకి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగి చెంది ఉన్నారన్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ ధారునాయక్, కోటేశ్వరరావు, గుండాల శ్రీనివాసరావు, జీవుల్లా నాయక్, రామ్‌సింగ్, ముత్తయ్య, గిరిబాబు, స్వామినాయక్, రాజ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**రెంటచింతల, డిసెంబరు 6 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన రెంటచింతలలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్మికులు, మహిళల సాధికారితకు, వారి హక్కుల సాధనకు పోరాడారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబ్కేదర్ చేసిన సేవలను మరిచిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి ప్రతాపబాబు, కొమ్ము కోటేశ్వరరావు, శ్రీను, జీవీ సత్యనారాయణ, జాకబ్‌రాజు, ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**విజయపురిసౌత్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** మాచర్ల మండలం కొప్పునూరులో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేత గుండాల శ్రీనివాసరావు ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విజయపురిసౌత్‌లో ఎమ్మార్పీఎస్ నేత ఊరే మార్కు ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు.

## నేడు అయోధ్యస్వామి ఆశ్రమంలో దత్త జయంతి

**పెదకూరపాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని 75 తాళ్ళూరు అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో డిసెంబర్ 7వతేదీన దత్త జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమం కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నుదురుపాటి హనుమంతరావు శర్మ పాల్గొని ఉదయం గణపతి పూజతో ప్రారంభించి అనంతరం దత్తుడు అయోధ్యస్వామి ఉత్సవ విగ్రహాలకు భక్తులచే పంచామృత అభిషేకాలు, వివిధ రకాల పూజలు నిర్వహిస్తారని తెలిపారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని ఆశ్రమ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి

**సత్తెనపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీమారావు అంబేద్కర్ 67వ వర్ధంతిని మంగళవారం పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించాయి.

**వైకాపా ఆధ్వర్యంలో...** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల ఆర్థిక సామాజిక సాధికారిత కొరకు అంబేద్కర్ ఎనలేని సేవ చేశారన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనే ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు. అనంతరం పార్టీకి చెందిన చింతకింద హైమావతి అనారోగ్యంతో ఉండటంతో వైకాపా నాయకులు పెండెం బాబూరావు రూ.5వేలు, వెలుగూరి శరత్‌బాబు రూ.3వేలు, ఉల్లంగుల ప్రసాద్‌బాబు, డి.రవితేజలు రూ.1000ల చొప్పున మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా నగదు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, మున్సిపల్ చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్ నాగూర్‌మీరాన్, కోడిరెక్క దేవదాసు, జూపల్లి పాల్, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పెద్దింటి వెంకటేశ్వర్లు, పి.ఇజ్రాయేలు, కోటేశ్వరరావునాయక్, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, ముపాళ్ళ నాయకులు పాల్గొన్నారు.ు.

**టిడిపి కార్యాలయంలో...** భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పటిష్టమైన రాజ్యాంగ రచన ఒక్క అంబేద్కర్ వలనే సాధ్యమైందని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని సేవలను గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం, రాజుపాలెం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**పట్టణంలోని తాడువాయి రాములు భవన్‌లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం రూపకల్పనలో ఆయన మేధావి తనం ప్రపంచ ప్రఖ్యాతి చెందిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్టా శంకరరావు, గద్దం శివశంకరరావు, చందోలు వెంకట మల్లికార్జునరావు, ఎద్దులదొడ్డి రమేష్, పులిపాటి వెంకటేశ్వర్లు, కుంచనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో...** జనసేన పార్టీ కార్యాలయంలో భారతరత్న అంబేద్కర్ వర్ధంతిని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అంటరానితరం, కుల నిర్మూలనను తరిమికొట్టేందుకు అంబేద ్కర్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పార్టీ నాయకులు అన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహానటి సావిత్రి జయంతిని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించారు. సావిత్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సినీ వినీలాకాశంలో సావిత్రిని మించిన అద్భుత నటి ఎవరూ లేరని పార్టీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి టి.భావన్నారాయణ, వళ్ళెం శ్రీనివాసరావు, మణికంఠ, బత్తుల ఆంజనేయులు, రాయుడు, సాంబశివరావు పాల్గొన్నారు.

**మాలమహానాడు ఆధ్వర్యంలో...** రైల్వేగేట్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క దేవదాసు, మృత్యుంజయరావు, కౌన్సిలర్ మేరీగ్రేస్, టి.నాగులు, ఆశీర్వాదం, కూచిపూడి జాన్‌బాబు, జగదీష్, కె.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**బిసి సంఘం ఆధ్వర్యంలో...** బిసి సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం గొప్ప విశేషమన్నారు. ప్రపంచంలోనే అత్యంత గొప్పదైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన వలనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు, అంకమ్మరావు, విజయ్‌కుమార్, దస్తగిరి, కోటయ్య, కుమార్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పెదకూరపాడులో......** భగవద్గీత హిందువులు మాత్రమే చదివి ఆచరిస్తారు. ఖురాన్ ముస్లిం మాత్రమే పవిత్ర గ్రంథంగా కొలిచి ఆచరిస్తారు. బైబిల్ క్రైస్తవులు మాత్రమే పవిత్ర గ్రంథంగా భావిస్తారు. కానీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యావత్ భారతదేశం మొత్తం పాటిస్తుందని అమలు పరుస్తోందని పెదకూరపాడు మండల నాయకులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల వికాస్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు, అన్ని మతాలు పవిత్రంగా గౌరవించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగోపాల్‌రావు, భాష్యం ఆంజనేయులు, ముంతాజ్ అజుముల్లా, సత్యం, బాల వికాస కేంద్రం టీచర్ అన్నమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**రాజుపాలెం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ,,,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన నాడు ఎంతో కష్టపడి ఉన్నతమైనటువంటి చదువు చదువుకొని మన భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలు, మధ్యతరగతి, దిగు తరగతి, అన్నివర్గాలకు చెందినటువంటి ప్రజలనుద్దేశించి ఆనాడు రాసిన రాజ్యాంగం ఇప్పటికి కూడా అమలవుతుందంటే ఆయన మేధాశక్తిని మనం అభినందించాల్సిందని చెప్పారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితులై ఎక్కడ సభ నిర్వహించినా ఆ నాటి స్వతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు తలుచుకుంటారని గుర్తు చేశారు. పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఎంతో మంది నేడు జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు నారపెట్టి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రామణ వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు గ్రంధి సదాశివరావు, కేదారి రమేష్, చెవుల ఆంజనేయులు, పగడాల నరసింహారావు, జక్కా రాము, పెమ్మ రమేష్, కొచ్చర్ల అంజి, గారల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**తెలుగు జనసేవ సమితి ఆధ్వర్యంలో......** అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పెదకూరపాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జనసేవ సమితి అధ్యక్షులు ఆర్కే యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు దేవుడైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒక్కడుగా జన్మించి, పదుల సంఖ్యలో విద్యార్హతలు పొంది, వేల వేదికల్లో ఉపన్యసించి, లక్ష అక్షరాల పుస్తకమై పది లక్షల మందికి ప్రజా ప్రతినిధై కోటిలో ఒక్కడై పది కోట్ల మందికి బాసటై, వంద కోట్ల జనానికి ఆదర్శమై, ఔన్నత్యానికి అద్దమై, మరువని చరితై మాయని గురుతై, మృత్యుఒడి చేరి, సేద తీరిన యుగ పురుషుడు డాక్టర్ బాబాసాహెబ్ భీం రావ్ అంబేద్కర్ కి అందరూ ఘన నివాళులర్పించాలని, ఆయన్ని బడుగువర్గాల ప్రజలు ఎల్లప్పుడూ దేవుడిలా కొలవాలని, ఆయనే లేకుంటే ఇప్పటికి అంతరానివర్గాలుగా మనల్ని చూసేవారన్నారు. అందేరూ ప్రతీక్షణం ఆయన అడుగు జాడల్లో అందరూ నడవాలని ఆర్కే యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, గంగాధర్, శ్రీకాంత్, వంశీ, గోపి పాల్గొన్నారు.

**క్రోసూరు గ్రామంలో ....**మండల పరిధిలోని క్రోసూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మాజీమంత్రి కొండ్రు కాశయ్య, మన్నెం శ్రీనివాసరావు, కొమ్మినేని సతీష్, సలాం, ముస్తఫా, ఎస్.సి.నాయకులు విజయపాల్, దుద్దుల యవహాన్ చిల్కా, శ్రీను, యేలయ్య, బుల్లా, బిసి నాయకులు ఊరే రోశయ్య, ఆది, శ్రీను, ములుగూరి హనుమంతరావు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**దుర్గి, నవంబర్ 6, ప్రభాతవార్త :**భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వర్ధంతి మంగళవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. డిబిఎఫ్, సిపిఐ, కాంగ్రెస్‌పార్టీల ఆధ్వర్యంలో గ్రంథాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కులాల పట్ల సామాజిక వివక్ష పట్ల సమాజంలోని బడుగు, బలహీన వరా ్గల హక్కుల కొరకు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద ్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని రచించి వ్యక్తికి పౌరహక్కులను కల్పించిన గొప్ప మానవతావాది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదన్‌రావు, మహిళా నాయకురాలు తిప్పాబత్తుల రాణి, చల్లా సంపూర్ణమ్మ, ఇషాక్, దుర్గారావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చిమటా వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కాలా శివయ్య, చిట్టిప్రోలు అమరేశ్వరరావు, మారుగుండ్ల వెంకటేశ్వర్లు, కాసుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**యడ్లపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** అన్ని వర్గాల వారికీ అదర్శప్రాయుడు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నర్సరావుపేట డీఎల్‌పీవో జయకృష్ణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సుస్థిర మండల అభివృద్ధిపై జరుగుతున్న శిక్షణలో మంగళవారం అయన పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలని, రాజ్యాంగ పీఠికలోని అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. అప్పుడే వాటి ప్రయోజనాలను దక్కించుకునే హక్కు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై హనుమారెడ్డి, ఈవోపిఆర్‌డి వరూధిని, ఏపీవో విజయకుమారి, జీవన్, ఏవో సాయి శ్రీనివాస్, టీఏ మాధవి, గ్రామసచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# భారత్‌కు కలిసొస్తున్న ఇంగ్లండ్ విజయం!




**రావల్పిండి:** మొదటి టెస్టులో అద్భుత ప్రదర్శనతో పాకిస్థాన్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ హోస్ట్ దేశానికి షాకిచ్చింది. వన్డేతరహా ఆటతో వేగంగా ఆడిన ఇంగ్లండ్‌జట్టు నాలుగోరోజు ఊహించనిరీతిలో ఇన్నింగ్ డిక్లేర్‌చేసింది. పాక్‌ముందు ఊరించే లక్ష్యం విధించింది. చివరిరోజు చివరిసెషన్‌లో విజయం సాధించింది. పాకిస్థాన్‌పై ఇంగ్లండ్ విజయం భారత్‌కు ఉపకరిస్తోంది. ఇంగ్లీష్‌జట్టు విజయంతో టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరే అవకాశాలు మెరుగయ్యాయి. ఈ టెస్ట్‌కు ముందు పాకిస్థాన్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చేరే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. పాక్‌జట్టు సొంత గడ్డపై ఇంగ్లండ్,న్యూజిలాండ్ జట్లతో ఐదు టెస్టులు ఆడనుంది. రావల్పిండి టెస్టులో పాకిస్థాన్ విజయం సాధిస్తే ప్రస్తుత ఐదోస్థానంలో ఉన్న బాబర్ ఆజమ్ టీమ్‌పాయింట్లపట్టికలో మరింత ముందుకువెళుతుంది. కానీ ఇంగ్లండ్ గెలవడం భారత్ ఆస్ట్రేలియాలకు కలిసివస్తుంది. రోహిత్‌సేన బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఒకటెస్టు ఓడినాసరే ఫైనల్‌కు చేరుతుంది. ఆస్ట్రేలియాపరంగాచూస్తే ఆజట్టు రెండు టెస్టుల సిరీస్‌లో వెస్టిండీస్‌ను వైట్‌వాష్‌చేసి దక్షిణాఫ్రికాను ఓడిస్తే ఆజట్టుకూడా ఫైనల్‌కు చేరుతుంది. ఒకవేళ దక్షిణాఫ్రికాను ఆసీస్ ఓడిస్తే సఫారీజట్టుఫైనల్‌కు చేరేఅవకాశాలున్నాయి. పాకిస్థాన్ ఇప్పటికీ పాయింట్లపట్టికలో ఐదోస్థానంలో ఉంది. రాబోయే టెస్టుసిరీస్‌లో భారత్‌ఆస్ట్రేలియాలు విజయాలుసాధిస్తే బాబర్‌సేన పాయింట్లపట్టికలోపడిపోయే ఛాన్స్ ఉంది. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతోజరిగే టెస్టుసిరీస్‌లో భారత్ 4:0 లేదా 3:0 తేడాతోగెలిస్తే డబ్ల్యుటిసి ర్యాంకింగ్స్‌లో టీమిండియా రెండోప్లేస్‌కు వస్తుంది. భారత్ ఫైనల్‌చేరే ఛాన్స్‌తోపాటు న్యూజిలాండ్, శ్రీలంక సిరీస్‌ఫలితంపైనా ఆధారపడి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా రెండు,శ్రీలంకమూడోస్థానం భారత్‌నాలుగోసాథనంలో ఉన్నాయి.పాకిస్థాన్ ఐదు,వెస్టిండీస్ ఆరు, ఇంగ్లండ్ ఏడోస్థానాల్లో కొనసాగుతున్నాయి. పాక్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో 1:0తేడాతో ఇంగ్లండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆటమరోపది నిమిషాల్లోముగుస్తుందనడా చివరివికెట్ తీసి ఇంగ్లండ్ పాక్ గడ్డపై ఓవరాల్‌గా మూడోటెస్టు విజయం సాధించింది.

# 'క్వార్టర్స్'కు దూసుకువెళ్లిన బ్రెజిల్




**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ఐదు సార్లు ప్రపంచ ఛాంపియన్‌బ్రెజిల్ తన జోరును కొనసాగిస్తోంది.గ్రూప్‌దశలో అద్భుతంగా రాణించి నాకౌట్స్ చేరిన ఈజట్టు నాకౌట్స్ మ్యాచ్‌లో దక్షిణకొరియాను చిత్తుచేసింది. టోర్నీ తొలి మ్యాచ్‌లో గాయపడిన నెయ్‌మార్ ఈ మ్యాచ్‌లో జట్టుతోకలిసాడు. ఆతడు కూడా అద్భుతంగా ఆడి ఒక గోల్‌చేసాడు. మిగతా ఆటగాళ్లుకూడా రాణించడంతో దక్షిణకొరియాను 4:1తేడాతోబ్రెజిల్ చిత్తుచేసింది. కొరియాతోమ్యాచ్‌ప్రారంభం అయిన ఏడోనిమిషంలోనే వినిషియస్ జూనియర్ తొలిగోల్‌సాధించాడు. నెయ్‌మార్ తర్వాతబ్రెజిల్‌తరపున వరల్డ్‌కప్ గోల్‌సాధించిన అతిపిన్నవయస్కుడిగా రికార్డుసాధించాడు. తర్వాత కాసేపటికే బ్రెజిల్‌కు పెనాల్టీ దక్కింది. దీన్ని నెయ్‌మార్ తనదైన స్టైల్‌లోగోల్‌చేసాడు. తర్వాత 29వ నిమిషంలో రిచార్లీసన్ మరోగోల్‌సాధించాడు దీనితోమైదానం సాంబా డాన్స్‌తో ఊగిపోయింది. బ్రెజిల్ ఆటగాళ్లు కూడా తమ వేడుకలతో అందరినీ అలరించారు. కాసేపటికే 36నిమిషంలో లూకాస్ పకూటా మరోగోల్‌చేయడంతోమ్యాచ్ ఫస్టాఫ్‌లోనే 4:0తో కొరియాపై బ్రెజిల్ తిరుగులేని ఆధిక్యం సాధించింది. సెకండాఫ్‌లోబ్రెజిల్ ఆజోరు కొనసాగించలేకపోయింది. గమగోల్‌ట్యాలీని మరింతపెంచుకోవాలనుకున్నా కుదరలేదు. 76వ నిమిషంలో కొరియా తరపున సుంగ్‌హో పాక్ బాక్స్ బయటినుంచి అద్భుతమైన షాట్‌తో గోల్‌చేసాడు. తర్వాతక ఒరియాజట్టు మరోగోల్‌చేసేందుకు యత్నించినా ఛాన్స్‌రాలేదు. దీనితో 4:1తేడాతో బ్రెజిల్ ఈమ్యాచ్‌గెలిచి వరుసగా ఎనిమిదవ సారి ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్స్‌కువెళ్లింది.




# రంజీట్రోఫీలోకి దిగుతున్న సూర్యభాయ్!

**ముంబయి:** టి20ల్లో టీమిండియా తరపున కీలకబ్యాటర్‌గా మారిన సూర్యకుమార్ యాదవ్ టెస్ట్‌క్రికెట్ ఆడాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆదిశగా సంకేతాలిచ్చిన సూర్య లాంగ్‌ఫార్మాట్‌లో ఆడేందుకు తనను తాను సిద్ధంచేసుకోవడంకోసం కీలకనిర్ణయం తీసుకున్నాడు. ముంబయి తరపున రంజీ ట్రోఫీలోకి బరిలోకి దిగాలని డిసైడ్ అయ్యాడు. హైదరాబాద్‌తోముంబై ఆడనున్న రెండోమ్యాచ్‌లో సూర్య ఆడనున్నాడు. రెండునెలలపాటు విశ్రాంతిలేకుండా క్రికెట్ ఆడిన సూర్య టి20 ప్రపంచకప్ న్యూజిలాండ్‌పర్యటన తర్వాత తిరిగి స్వదేశానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌కు రెస్ట్ ఇవ్వడంతో ప్రస్తుతం సూర్య ఇంట్లోనే ఉంటున్నాడు. అజింక్యరహానే సారథ్యంలోముంబయి జట్టు రంజీట్రోఫీ ఆడుతోంది.సూర్యసైతం దేశవాళీ ట్రోఫీలో ఆడనున్నాడు. టి20ల్లో సూర్యభాయ్ మంచి ఫామ్‌లోకి వచ్చాడు. 2022లో 31 అంతర్జాతీయ టి20లు ఆడిన సూర్య 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. అందులోరెండుశతకాలు, తొమ్మిది అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ టి20ల్లో ఈ ఏడాది ఎక్కువపరుగులుచేసిన ఆటగాడు ఇతడే. టి20ల్లో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన సూర్య వన్డేల్లో మాత్రం అదే తరహా ప్రదర్శనచేయలేకపోయాడు. 2022లో 13 వన్డేలు ఆడిన ఎస్‌కేవై 26 సగటుతో 260 పరుగులుచేసాడు. ఒక అర్ధసెంచరీకూడాచేసాడు. రంజీట్రోఫీలో తొలిమ్యాచ్‌లోముంబయి ఆంధ్రతో తలపడుతుంది. ముంబయి తరపున పృథ్వీషా, సర్ఫరాజ్‌ఖాన్,యశస్విజైస్వాల్, తుషార్‌దేశ్‌పాండే తదితరులు బరిలోకి వచ్చాడు. సర్ఫరాజ్‌ఖాన్, ఆతడిసోదరుడు ముషీర్‌ఖాన్ రంజీ ట్రోఫీకి ఎంపికయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో గాయాలబారిన పడిన బౌలర్ ధవల్ కులకర్ణి ఆల్‌రౌండర్ శివమ్‌దూబే ఇంకా కోలుకోలేదు. వారిని రంజీకి ఎంపికచేయలేదు. మోహిత్ అవస్థి, రాయస్టన్, దియాస్‌లతోకూడిన ముంబై పేస్‌విభాగాన్ని దేశ్‌పాండేముందుకు నడపనున్నాడు. 13న హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌జట్లమధ్యజరిగే తొలిమ్యాచ్‌తో రంజీట్రోఫీ సీజన్‌ప్రారంభం అవుతుంది.

# శార్దూల్‌కు గాయంతో రెండోవన్డేకు దూరం

## జట్టులోకి వస్తున్న ఉమ్రాన్ మాలిక్




**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌లో భారత్ జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే షమీ గాయం కారణంగా వన్డేసిరీస్‌నుంచి వైదొలిగాడు. శార్థూల్‌ఠాకూర్‌సైతం రెండోవన్డేకు దూరం అవుతాడని అంచనా. ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను ఆడిస్తారన్న ప్రచారం జరుగుతోంది. బౌలింగ్‌చేస్తున్న సమయంలో ఇబ్బందిపడిన శార్థూల్‌ఠాకూర్ రెండో వన్డేకు దూరం అవుతున్నాడు. మెడికల్‌టీం శార్థూల్ గాయాన్ని పరిశీలించిన తర్వాత రెండో వన్డేకు రావాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. మహ్మద్‌షమీకి రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ రెండో వన్డేకి అందుబాటులోకి వస్తాడు. శార్థూల్‌పరంగా రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తే ఉమ్రాన్‌ను ఆడించే అవకాశం ఉంది. ఢాకాలోని చలి,పొడి వాతావరణపరిస్థితులతో తొలివన్డేలో బౌలింగ్‌చేసేసమయంలో శార్థూల్‌ఠాకూర్ కాళ్ల తిమ్మిర్లతో బాధపడ్డాడు. కండరాలు పట్టేయడంతో టెస్ట్‌సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తోంది టెస్ట్ సిరీస్‌నాటికి షమీసైతం ఫిట్‌నెస్ సాధించే అవకాశాలున్నాయి. షమీస్థానంలో జట్టులోకి వచ్చిన మాలిక్ శార్దూల్‌బదులుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అక్షర్‌పటేల్‌పరంగా మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకోవాలి. తొలివన్డేకు ముందు ప్రాక్టీస్‌పరంగానే అక్షర్‌పటేల్ పక్కటెముకలకు గాయం అయింది. దీనితో తొలివన్డేకు ఆతడిని పరిగణనలోనికి తీసుకోలేదు.

# వన్డే సిరీస్ నిర్ణయించే మ్యాచ్‌కు భారత్ రెడీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో నువ్వానేనా అనే విధంగా జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్ధమయింది. తొలివన్డేలో భారత్ వికెట్ తేడాతో ఓడిందిది. సిరీస్ ఆశలు సజీవంగా నిలవలాంటే రెండో వన్డేలో టీమిండియా నెగ్గితీరాలి. ఒకవేళ ఓడితేమాత్రం సిరీస్ బంగ్లా ఖాతాలోకి వెళుతుంది. రెండురోజుల విరామం తర్వాత మిర్పూర్‌వేదికగా బుధవారం జరిగే రెండో వన్డే అటుభారత్ ఇటు బంగ్లాదేశ్‌లకు ప్రతిష్టాత్మకం అయ్యాయి. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. బౌలింగ్, బ్యాటింగ్‌లోను పేలవంగా ఆడిన భారత్ ఈసారి జాగ్రత్తలు తీసుకుంటున్నది. తొలివన్డేలో అరంగేట్రంచేసిన కుల్దీప్‌సేన్‌రెండు వికెట్లతో పర్వాలేదనిపించాడు. పరుగులు ఎక్కువ ఇవ్వడంతో పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. ఉమ్రాన్ మాలిక్‌బరిలోకి దిగుతున్నాడు. ఐదుగురు బౌలర్లతోనే ఆడాలనుకుంటే ఇషాన్‌కిషన్‌కు ఛాన్స్ వస్తుంది. పక్కటెముకలగాయంతో అక్షర్‌పటేల్ షాబాజ్ అహ్మద్‌స్థానంలో వస్తాడు. ఈ రెండుమార్పులుమినహా తొలివన్డేలో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగుతోంది. దాంతో రాహుల్‌త్రిపాఠి, రజత్‌పటీదార్‌లకు మరోసారి నిరాశతప్పేటట్లులేదు. టీమిండియాలో రోహిత్‌శర్మ, శిఖర్‌దావన్, కోహ్లీ, ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్; వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్/షెహబాజ్ అహ్మద్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌ఛాహర్,మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారు.

# జపాన్‌పై క్రోయేషియా గెలుపు

## షూటౌట్‌తో తేలిన మ్యాచ్ విక్టరీ



**అల్‌వఖ్రా(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్‌లో రన్నరప్ క్రోయేషియా జోరుమీదుంది. అసాధారణ ఆటతీరుతో క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. ఆసియాసింహం జపాన్ నాకౌట్ అయింది. జపాన్‌తో జరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్ 1:1తో సమం కాగా షూటౌట్‌ద్వారా ఫలితం తేల్చారు. షూటైట్‌లోక్రోయేషియా 3:1 గోల్స్‌తేడాతో జపాన్‌ను ఓడించింది.కీలకసమయంలో ఒత్తిడిని జయించిన క్రోయేషియా చివరికి విక్టరీసాధించింది. పెనాల్టీలనను అడ్డుకున్న గోల్‌కీపర్ లివకోవిచ్ క్రోయేషియా హీరోగా నిలిచాడు. జపన్‌ఆటగాడు డెయ్‌జెన్‌మయేడాగోల్‌చేయగా క్రోయేషియాతరపున ఇవాన్ పెరిసిచ్ గోల్‌సాధించాడు. ఫస్టాఫ్‌లోసమంగా ఉన్నా సెకండాఫ్‌ను దూకుడుగా ఆరంభించిన క్రోయేషియా పదినిమిషాల్లోనే స్కోరు సమంచేసింది. 55వ నిమిషంలో డెజాన్ లోవర్న్ క్రాస్‌ను పెరిసెచ్ అద్భుతమైన హెడర్‌తో గోల్‌కి పంపించాడు. ప్రతిగా కౌంటర్ ఎటాక్‌చేసిన జపాన్‌మరో గోల్‌చేసినంతపనిచేసింది. వాటారుకొట్టిన కిక్‌ను లివకోవిచ్ గాల్లోకి ఎగురుతూ బయటకు నెట్టేసాడు. మరికొంతసేపటికే గోండాకూడా సూపర్‌సేవ్‌చేసి క్రోయేషియాకు గోల్ రాకుండా చేసాడు. 63వ నిమిషంలో 24 మీటర్ల దూరం నుంచి లూకా మోడ్రిచ్‌కొట్టిన కిక్ గోల్‌పోస్టు కుడివైపు మూలంగా దూసుకొస్తుండగా గోండా గాల్లోకి ఎగురుతూ పంచ్ ఇచ్చాడు. 105వ నిమిషంలో మిటోమా కొట్టిన కిక్‌ను క్రోయేషియా కీపర్ లివకోవిచ్ అడ్డుకున్నాడు. షూటౌట్‌లో తన రెండు ప్రయత్నాల్లో జపాన్ విఫలం అయింది. మినామినో, మిటోమా ఇద్దరూ నిరాశపరిచారు. క్రోయేషియానుంచి వ్లాసిచ్, బ్రొజోవిచ్ ఛాన్స్ రాబట్టారు .క్రోయేషియా గోల్‌కీపర్ లివకోవిచ్‌జపాన్ తొలిరెండుపెనాల్టీలను అడ్డుకున్నాడు. క్రోయేషియా 2:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడోషాట్‌కు జపాన్ తకుమా గోల్‌చేయగా క్రోయేషియా నుంచి మార్కో విఫలం కావడంతో స్కోరు 1:2గా మారింది. కానీ నాలుగోయత్నంలో యోషిదా జపాన్‌టీమ్‌లో విఫలం కాగా క్రోయేషియా ఆటగాడు పెర్సీచ్ గోల్‌చేయడంతోక్రోయేషియా సంబరాలుచేసుకుంది.

# ఫోర్బ్స్ బిలియనీర్ జాబితాలో అదానీ

**సింగపూర్, డిసెంబర్ 6:** వేల కోట్ల వ్యాపారం చేస్తూనే దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఖర్చుచేసే వ్యాపారవేత్తలు చాలా మందే ఉన్నారు. అలా ఆసియాలో దాతృత్వ కార్యక్రమాలకు ఖర్చు చేసే వారి జాబితాను తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసింది. దాతృత్వంలో ఆసియా హీరోలు పేరిట 16వ ఎడిషన్ జాబితాను ప్రచురించింది. అందులో ముగ్గురు భారతీయులు చోటు దక్కించుకోగా, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ముందు వరుసగా నిలిచారు. ఈ యేడాది జూన్‌లో 60వ పుట్టిన రోజు నిర్వహించనున్న గౌతమ్ అదానీ దాతృత్వ కార్యక్రమాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. చదువు, వైద్యం, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాల కోసం రూ.60వేల కోట్లు అదానీ గ్రూప్ ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా పరోపకారిగా దానీ అగ్రస్థానంలో నిలిచినట్లు ఫోర్బ్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. యేటా 37 లక్షల మందికి తమ ఫౌండేషన్‌ద్వారా అదానీగ్రూప్ సాయం అందిస్తుందని ప్రకటించింది. కొన్ని దశాబ్దాలుగా దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న శివ్‌నాడార్ మరోసారి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. శివ్ నాడార్ ఫౌండేషన్ ద్వారా కొన్నేళ్లుగా ఆయన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్కూళ్లు, యూనివర్సిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ యేడాది ఆ ఫౌండేషన్ రూ.11,600 కోట్లు ఖర్చు చేయనుంది. తాను నెలకొల్పిన మెడికల్ రీసెర్చ్ ట్రస్ట్‌కు రూ.600 కోట్ల నిధులు సమకూరు స్తానన్న ప్రకటన ద్వారా టెక్ దిగ్గజం అశోక్ సూతా ఈజాబితాలో చోటుదక్కించుకున్నారు. వృద్ధాప్యం, నరాల సంబంధిత అనారోగ్యాలకు సంబంధించిన పరిశోధనలకుగాను 2021



ఏప్రిల్‌లో ఆయన స్కాన్‌పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. రాబోయే పదేళ్లలో పరిశోధనలకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన హ్యాపీయెస్ట్ మైండ్స్ టెక్నాలజీస్‌లో మెజారిటీ వాటాల ద్వారా ఆయనకు సంపద సమ కూరు తోంది.

# ఐపిఓకు సూలా వైన్‌యార్డ్స్

**ముంబై, డిసెంబర్ 6:** భారతదేశపు అతిపెద్ద వైన్ తయారీదారు సూలా వైన్ యార్డ్స్ డిసెంబర్ 12-14 మధ్య దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను తీసుకు రావడానికి సిద్ధంగా ఉంది. సూలా వైన్ యార్డ్స్‌ను "కేటగిరి సృష్టికర్త"గా పరిగణిస్తారు. "యాంకర్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 9న ఇష్యూ ప్రారంభం అవుతుంది. డిసెంబర్ 12 నుంచిడిసెంబరు 14 వరకు రిటైలర్లకు' అందుబాటులోకి వస్తుంది. ఈ ఐపిఓ ద్వారా, కంపెనీ మార్కెట్ నుంచి రూ.950 నుంచి రూ.1000 కోట్లను సేకరించవచ్చు. త్వరలో ఈ ఐపిఓ ధర బ్యాండ్ కూడా ప్రకటిస్తారు. సూలా వైన్‌యార్డ్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ అయితే దేశంలోనే మొట్టమొదటి వైన్ తయారీ కంపెనీ అవుతుంది. కచ్చితంగా చెప్పాలంటే జులైలో దాఖలు చేసిన సూలా వైన్‌యార్డ్స్ డిఆర్‌హెచ్‌పి ప్రకారం, ఆఫర్ ఫర్ సేల్ కాంపోనెంట్ పరిమాణం 25,546,186 ఈక్విటీ షేర్ల వరకు ఉంటుంది. ఐపిఓ తీసుకురావడానికి కంపెనీ ఇప్పటికే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. జులై 2022లో ఐపిఓని ప్రారంభించేందుకు కంపెనీ సెబీకి డ్రాఫ్ట్




పేపర్ దాఖలు చేసింది. సూలా వైన్‌యార్డ్స్ షేర్లు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలలో లిస్ట్ అయ్యాయి. సూలా వైన్‌యార్డ్స్‌లో బెల్జియన్ ఫ్యామిలీ ఆఫీస్ వెర్లిన్‌వెస్ట్ పెట్టుబడి ఉంది. ఇది ఒక దశాబ్దం క్రితం మొదటిసారిగా పెట్టుబడి పెట్టింది. ఈ కంపెనీ 13 బ్రాండ్‌ల కింద సుమారు 56 దేశీయ లేబుల్‌లను ఉత్పత్తి చేస్తుంది. వీటిని ఎలైట్, ప్రీమియం, ఎకానమీ, పాపులర్ విభాగాలుగా వాటి ధర, కూర్పు, రుచి, ఆల్కహాల్ కంటెంట్ ఆధారంగా వర్గీకరించారు. ప్రీమియమైజేషన్ స్ట్రాటజీ కింద ఎలైట్, ప్రీమియం సెగ్మెంట్ల నుంచి పెరుగుతున్న సహకారం దీర్ఘకాలంలో కంపెనీ ఆదాయాలు, మార్జిన్‌ల పెరుగుతాయని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా జనవరి 2022 నివేదిక విడుదల చేసింది.

# 9వేలకుపైగా మారుతీ కార్ల రీకాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతీ సుజుకి భారీ రీకాల్‌ను ప్రకటించింది. కొన్ని ఎంపిక చేసిన మోడళ్లలో ముందు వరుసలోని సీట్ బెల్ట్ లోపం కారణంగా ఈ రీకాల్ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీకి చెందిన సియాజ్, బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్6, గ్రాండ్ విటారా మోడళ్లలో మొత్తం 9,125 యూనిట్లను రీకాల్ చేయనున్నట్లు ఈ యేడాది నవంబరు 2-28 తేదీల మధ్య తయారైన వాటిని వెనక్కి పిలువనున్నట్లు మారుతీ సుజుకి తన స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ కార్లలోని ముందు వరుస సీట్ బెల్ట్‌లోని అడ్జస్టర్ అసెంబుల్ చైల్డ్ పార్ట్ ఒకదానిలో లోపం ఉందనే అనుమానం ఉందని, దీనివల్ల అరుదైన సందర్భాల్లో సీట్ బెల్ట్ విడిపోయే అవకాశం ఉన్నందున కార్లను రీకాల్ చేస్తున్నామని కంపెనీ వివరించింది. రీకాల్ చేయాల్సిన కార్లకు సంబంధించి వాటి యజమానులకు కంపెనీ నుంచి సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని కంపెనీ తెలిపింది. ఆయా కార్లను




తనిఖీ చేసి లోపం ఉంటే ఉచితంగానే సీట్ బెల్ట్ భాగాన్ని మార్చి ఇవ్వనున్నట్లు మారుతీ సుజుకి పేర్కొంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఆరంభంలో భారీగా నష్టపోయిన మార్కెట్లు భారీ రికవరీ సాధించాయి. కానీ హై స్థాయిల వద్ద సూచీల కన్సాలిడేషన్ కొనసాగుతోంది. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్ల నష్టంతో 62,626 వద్ద, నిఫ్టీ 58 పాయింట్ల నష్టంతో 18,642 వద్ద స్థిరపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఆటో, నెస్లే ఇండియా, బ్రిటానియా నష్టపోగా ఎస్‌బిఐ లైఫ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, యాక్సిస్ బ్యాంకు, కోల్ ఇండియా బాగా లాభపడ్డాయి.



సిమెంట్ ధరలు పెరుగుతాయన్న అంచనాలో అన్ని సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిసాయి. బిపిసిఎల్, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, హిండాల్కో, యుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ క్షీణించింది. ఏకంగా 96 పైసలు క్షీణించి రూ.82.57 స్థాయికి చేరింది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ బుధవారం తన విధాన నిర్ణయాన్ని ప్రకటించనుంది. వడ్డీరేటు పెంపునకే మొగ్గుచూపవచ్చని అంచనాలు నెలకొన్నాయి.

# కెనరా ఎటిఎం విత్‌డ్రా లిమిట్ పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కెనరా బ్యాంకు ఆదర్శనీయమైన నిర్ణయాలు తీసుకుంది. కస్టమర్లకు అనుకూలమైన చర్యలు తీసుకుంది. డెబిట్ కార్డులపై రోజువారీ లావాదేవీల పరిమితిని పెంచింది. ఎటిఎంల్లో నగదు ఉపసంహరణతో పాటు, పిఓఎస్ చెల్లింపులపరంగానూ పరిమితులు పెంచింది. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఇప్పటి వరకు డెబిట్‌కార్డుతో ఎటిఎం నుంచి రూ.40వేల వరకు నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఇకపై ఇది రూ.75 వేలుగా అమల్లో ఉంటుంది. డెబిట్ కార్డుతో పిఓఎస్ మెషిన్లు, ఇ-కామర్స్ పోర్టళ్లలో ఒక రోజులో రూ.లక్ష వరకు చెల్లింపులు చేసే సౌకర్యం ఉండగా, దీన్ని రూ.2లక్షలకు పెంచింది. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ చెల్లింపుల పరిమితి ఒక రోజులో రూ.25వేలుగా ఉంటే, ఇకమీదటా ఇదే పరిమితి కొనసాగుతుంది. క్లాసిక్ డెబిట్ కార్డులకు ఈ పరిమితులు అమలవుతాయి. ఇక ప్లాటినం, బిజినెస్, సెలక్ట్ డెబిట్ కార్డులతో రోజులో ఎటిఎం నుంచి రూ.లక్షను ఉపసంహరించుకోవచ్చు. పిఓఎస్, ఇ-కామర్స్ చెల్లింపుల పరిమితి 2లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెరిగింది.

# వాణిజ్యం

# భారత్ వృద్ధి అంచనాలను పెంచిన వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత జిడిపి వృద్ధి అంచనాలను 6.5శాతం నుంచి 6.9శాతానికి సవరిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది అక్టోబర్‌లో భారత వృద్ధి అంచనాను 7.5శాతం నుంచి 6.5శాతానికి తగ్గించిన విషయం విదితమే. అయితే ఇటీవల అంతర్జాతీయంగా మాంద్యం భయాలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధిని కొనసాగిస్తోంది. అందుకే తమ అంచనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ బ్యాంకు అభిప్రాయ పడింది. తాజా ఇండియా డెవలప్ మెంట్ అప్‌డేట్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ మెరుగైన వృద్ధిని నమోదుచేసిందని తెలిపింది. ప్రపంచ మందగమన ప్రభావం భారత్‌పై తక్కువగా ఉంది. దీనివల్ల అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది. ఇతర ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న ప్రతికూలతను భారత్ అవకాశంగా మార్చు కుంటోందని, ప్రత్యామ్నాయ పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలు స్తోందని ప్రపంచ బ్యాంకు వివరించింది. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 7.1శాతంగా ఉండొచ్చని పేర్కొంది. తాజాగా ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమావేశం కొనసాగుతోంది. రుణ రెపోరేటు పెంపుపై ఆర్‌బిఐ బుధవారం ప్రకటన చేయనుంది. అయితే ఇదే చివరి పెంపు అని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. కాగా ఈసారి రెపోరేటు 25-35




బిపిఎస్ పెంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# వందలాది మందికి పెప్సీకో ఉద్వాసన!

**ముంబై, డిసెంబరు 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చేతికి మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ వచ్చాక మొదలైన ఉద్యోగుల కోత మిగతా సంస్థలకూ పాకింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, అమెజాన్, హెచ్‌పి, ఆపిల్‌తో పాటు పలు టెక్ కంపెనీలు కూడా ఉద్యోగులను వదిలించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం, మార్కెట్ ఒడిదుడుకులే ఇందుకు కారణంగా చెబుతున్నాయి. 2025 నాటికి దాదాపు 6వేల మందిని తొలగిస్తామని హెచ్‌పి ఇటీవల ప్రకటించగా, అమెజాన్ 20వేల మందిని ఇంటికి పంపిస్తోంది. తొలుత 10వేల మందిని తొలగిస్తున్నట్లు వార్తలు రాగా, ఆ తర్వాత ఆ సంఖ్య 20వేలకు పెరిగింది. ఇందులో అన్ని గ్రేడ్ల ఉద్యోగులూ ఉన్నారు. ఫేస్‌బుక్‌లో దాదాపు 11వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. మరికొన్ని కంపెనీలు కూడా ఇదే బాటలో నడుస్తుండగా, తాజాగా ఈ జాబితాలోకి పెప్సీకో వచ్చి చేరింది. నార్త్ అమెరికాలోని స్నాక్ అండ్ బేవరేజెస్ యూనిట్‌లో వందలాదిమంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఉద్యోగులు అందుకున్న ఇంటర్నల్ మెమోలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. సంస్థను మరింత సులభతరంగా మార్చడంలో భాగంగా ఉద్యోగులకు లే ఆఫ్ ఇస్తున్నట్లు తన కథనంలో పేర్కొంది. అయితే పెప్సీ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. పెరిగిన చక్కెర, మొక్క జొన్న, బంగాళదుంప ధరలతో పెరిగిన భారాన్ని పెప్సీకో వినియోగదారులపైకి నెట్టేస్తుంది. అయినప్పటికీ, ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాకుండా




ధరలు పెరిగినప్పటికీ, తమ ఉత్పత్తులు మార్కెట్లో ఇంకా బలంగానే ఉన్నాయని చెప్పడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14